జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 07, మే 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## థ్యాంక్స్ మై ఫ్రెండ్ 'చంద్రబాబు'

- ప్రధాని మోదీ

అమరావతి,మహానాడు



తనకు స్వాగతం చెబుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చేసిన ట్వీట్‌కు ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. థ్యాంక్స్ మై ఫ్రెండ్ చంద్రబాబు.. ఇప్పుడే ఆంధ్రప్రదేశ్‌కు చేరుకుని రాజమండ్రికి వెలుతున్నా. సాయంత్రం అనకాపల్లి ర్యాలీలో పాల్గొంటా. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ గాలి వీస్తోంది. కూటమికి లభిస్తున్న ప్రజాదరణతో ప్రత్యర్థులకు నిద్రపట్టట్లేదు. ప్రత్యర్థులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఏపీ మొత్తం ఎన్డీయేతోనే ఉంది అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

## ఏపీని లూటీ చేసిన
# జగన్ సర్కార్

- ఎన్డీయే మంత్రం అభివృద్ధి.. వైసీపీ మంత్రం అవినీతి
- వైసీపీకి అవినీతి నిర్వహణ తప్ప రాష్ట్ర ఆర్థిక నియంత్రణ తెలియదు
- వైసీపీ ప్రభుత్వంలో అవినీతి జెడ్ స్పీడ్
- మే 13న ఏపీలో కొత్త అధ్యాయం
- గ్యారెంటీ.. బాబు నాయకత్వం, పవన్ విశ్వాసం ఏపీకి అవసరం
- రాజమండ్రి ఎన్నికల సభలో ప్రధాని మోదీ




రాజమండ్రి, మహానాడు:

చంద్రబాబు పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో ఉందని. అయితే అలాంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఈ వైసీపీ ప్రభుత్వం అప్పుల ఊబిలో నెట్టిందని ప్రధాని మోదీ విమర్శించారు. ఎన్డీయే మంత్రం అభివృద్ధి.. అభివృద్ధి.. అభివృద్ధి అని.. వైసీపీ మంత్రం అవినీతి. .అవినీతి..అవినీతి.. అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే సర్కార్ ఏర్పడుతుందని ప్రధాని అన్నారు. ఏపీకి మోదీ గ్యారెంటీ.. బాబు నాయకత్వం, పవన్ విశ్వాసం అవసరం అని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిభావంతులైన యువతకు నెలవని అభివర్ణించారు.

అలాంటి రాష్ట్రంలో వైసీపీ పాలనలో అభివృద్ధి సున్నా. అవినీతి మాత్రం వంద శాతమని మోదీ విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ అవసరమన్నారు. కేంద్ర ప్రాజెక్టులను సైతం వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు.

కేంద్రం చేపట్టిన అభివృద్ధి పనులను వైసీపీ ప్రభుత్వం అడ్డుకుందని ప్రధాని ఆరోపించారు. ఏపీ కోసం కేంద్రం అనేక కార్యక్రమాలు చేపట్టిందని,

మిగతా.. 2లో

3లో



### వికసిత్ భారత్ మోదీ కల, వికసిత్ ఏపీ చంద్రబాబు, పవన్ లక్ష్యం

వేమగిరి ఎన్నికల ప్రచారసభలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్




# అవినీతే వైసీపీ అజెండా

- ల్యాండ్, శాండ్, వైన్, మైన్‌లో కోట్లు దోచేశారు
- జగన్‌కు రాజకీయ వారసత్వంపై ఉన్న శ్రద్ధ... ప్రాజెక్టులను పూర్తి చేయడంలో లేదు
- పోలవరం, సుజల స్రవంతి ప్రాజెక్టులను గాలికొదిలేశారు
- చెరకు రైతులకు, మత్స్యకారులకు అండగా ఉంటాం
- రైల్వే కార్యాలయాలకు భూమి ఇవ్వని ప్రభుత్వం ఇది
- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలి
- అనకాపల్లి ఎన్డీఏ ఎన్నికల సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



అనకాపల్లి,మహానాడు:

భారతీయ జనతా పార్టీది అభివృద్ధి మంత్రమయితే... వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీది అవినీతి మంత్రమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్‌లో ఇష్టానుసారం దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆటంకాలు సృష్టిస్తూ ప్రజలను నిలువునా ముంచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి వైఎస్ఆర్ నుంచి రాజకీయ వారసత్వం అందుకున్న జగన్... ఆయన ప్రారంభించిన ఇరిగేషన్ ప్రాజెక్టులను మాత్రం పూర్తి చేయలేకపోయాడని అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ తోనే సాధ్యమని, కేంద్రంలో ఎన్డీఏ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం సాయంత్రం అనకాపల్లిలో ఎన్డీఏ నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నరేంద్ర మోదీ మాట్లాడుతూ... "తెలుగు భాష, అనకాపల్లి బెల్లం రెండు చాలా మధురమైనవి. ఈ మాధుర్యం జూన్ 4న మరింత పెరుగుతుంది. ఆ రోజు ఎన్నికల ఫలితాల్లో కూటమి ప్రభుత్వం విజయం సాధించబోతోంది. ఎన్డీఏ హయాంలో భారతదేశం ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించింది.

మిగతా.. 2లో



6లో

రాష్ట్రాన్ని కాపాడుకునే ఆక్సిజన్

### ఎన్డీఏ కూటమి

అనకాపల్లి ప్రజాగళం సభలో నారా చంద్రబాబు నాయుడు



ఏపీ కొత్త డీజీపీగా

## హరీశ్ కుమార్ గుప్తా

- ముగ్గురి పేర్లు సిఫారసు చేసిన ఏపీ ప్రభుత్వం
- హరీశ్ కుమార్ గుప్తాను ఎంపిక చేసిన ఎన్నికల సంఘం
- హరీశ్ కుమార్ గుప్తా 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారి

విజయవాడ, మహానాడు:

రాష్ట్ర నూతన పోలీస్ బాస్‌గా హరీశ్ కుమార్ గుప్తా నియమితులయ్యారు. డీజీపీగా హరీశ్ కుమార్ గుప్తాను నియమిస్తూ ఎన్నికల సంఘం నేడు

మిగతా.. 2లో

# జగన్‌తో.. మో'ఢీ'

- లాండ్, శాండ్, మైన్ మాఫియారాజ్ అంటూ ఆరోపణాస్త్రాలు
- జగన్ సర్కారుపై మోదీ జంగ్
- వైసీపీ అవినీతిపై విరుచుకుపడిన మోదీ
- అమరావతినే మళ్లీ రాజధాని చేస్తామని హామీ
- రాజమండ్రి, అనకాపల్లి సభల్లో ఫైర్
- జగన్ సర్కారు అవినీతిపైనే మోదీ అస్త్రాలు
- చంద్రబాబు నిజాయతీపరుడని క్లీన్ సర్టిఫికెట్
- చంద్రబాబునాయుడే సీఎం అని ప్రకటన
- కూటమిలో జోష్ పెంచిన మోదీ ప్రసంగాలు
- మోదీ ప్రసంగాల్లో జగన్ అవినీతే అజెండా
- కూటమిలో తొలగిపోయిన అనుమానాలు



(మార్తి సుబ్రహ్మణ్యం)

అనుమానపు తెరలు తొలగిపోయాయి. జగన్ సర్కారుపై బీజేపీ బంతిపూల యుద్ధం కాదు. భీకర యుద్ధమే ప్రకటించింది. దానికి స్వయంగా ప్రధాని మోదీనే నాయకత్వం వహించారు. బొప్పూడి సభలో జగన్ సర్కారుపై మౌనరాగం ఆలపించిన ప్రధాని మోదీ.. ఇప్పుడు అనకాపల్లి– రాజమండ్రి సభల్లో జగన్ సర్కారుకు మాటల దాడి చేసి ఝలక్ ఇచ్చారు. 'ఏపీలో ఉన్నది అవినీతి సర్కారు' అంటూ రెండు సభల్లోనూ జగన్‌పై రౌద్రరసం ప్రదర్శించారు. వచ్చేది ఎన్డీయే సర్కారే.. సీఎం అయ్యేది చంద్రబాబునాయుడే.. అని విస్పష్టంగా ప్రకటించిన మోదీ... టీడీపీ అధినేత చంద్రబాబు నిజాయతీపరుడైన దార్శనికుడు. అందుకే ఆయనతో కలిశాం అని వ్యాఖ్యానించారు. ప్రధాని తాజా వైఖరి

మిగతా.. 8లో

## కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇద్దరూ తోడుదొంగలు

- కారు కార్ఖానాకు..చేతి పని అయిపోయింది
- తెలంగాణలో కమల వికాసం ఖాయం
- దేశమంతా యూసీసీ చట్టం రావాలి
- ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్‌సింగ్ ధామి
- ముషీరాబాద్‌లో యువసమ్మేళనానికి హాజరు

మిగతా.. 7లో

నీ పెళ్లాలు.. మెగా కుటుంబంలో

### ఆడోళ్ల సంగతేంటి?

పవన్‌కళ్యాణ్‌కు ముద్రగడ పద్మనాభం కౌంటర్



6లో

### తెలంగాణలో బీజేపీకి టీడీపీ మద్దతు

3లో

- జగన్ కుక్క బిస్కెట్లకు ఆశపడి నాపై దుష్ప్రచారం
- తండ్రిపైనే చార్జిషీటు వేయించిన కొడుకు ఉంటాడా?
- అవినాష్‌లా అర్ధరాత్రి గొడ్డలితో వెళ్లడం మాకు చేతకాదు
- ఊసరవెల్లులు...అవసరం తీరాక పుట్టుకనే అవమానిస్తారు
- పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలా రెడ్డి వ్యాఖ్యలు

పనులు అడిగానని నిరూపిస్తే

## రాజకీయాలు వదిలేస్తా..



కడప, మహానాడు:

నేను వెయ్యి కోట్లు పని అడిగానని నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు..ఇలా మాట్లాడే వాళ్లు జగన్ పడేసే కుక్క బిస్కెట్లకు ఆశ పడే వాళ్లని పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి మండి పడ్డారు. కడపలో ఆమె

మిగతా.. 2లో

మోదీ గ్యారంటీకి

## వారంటీ అయిపోయింది...

- కిషన్‌రెడ్డి ఎంపీ అయినా ఒరిగేదేం లేదు
- అంబర్‌పేట్ కుంటలోనే వచ్చే బతుకమ్మ
- కార్నర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

అంబర్‌పేట్, మహానాడు

మోదీ గ్యారంటీకి వారంటీ అయిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. అంబర్‌పేట్ కార్నర్ మీటింగ్‌లో సోమవారం ప్రచారంలో భాగంగా ఆయన ప్రసంగించారు. పదేళ్లుగా మోదీ అధికారంలో

మిగతా.. 2లో



### బుద్ధి జ్ఞానం ఏమైనా ఈ సీఎంకు ఉన్నాయా?

4లో



### అనంతపురం డీఐజీపై బదిలీ వేటు



2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 07, మే 2024

# అవినీతే వైసీపీ అజెండా

(మొదటిపేజీ తరువాయి..)

చంద్ర మండల దక్షిణ ధృవంపై తొలిసారి అడుగుపెట్టిన దేశంగా చరిత్ర లిఖించింది. మును పటితో పోల్చితే ప్రపంచంలో భారతదేశ గౌరవం పెరిగింది. ఈ గౌరవం ప్రతి భారత పౌరుడి ఛాతి ఉప్పొంగేలా చేసింది. ముఖ్యంగా ప్రవాస భారతీయులు గర్వంతో తలపైకెత్తేలా చేసింది.

### రైల్వే జోన్ ఇచ్చాము...
### కార్యాలయానికి వైసీపీ సర్కార్ భూమి ఇవ్వలేదు

ఎన్డీఏ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని విధాల ఆదుకుంటాం. అనకాపల్లి- అనంతపురం ఆరు వరుసల జాతీయ రహదారి నిర్మించాం. రాయపూర్-విశాఖ ఎక్స్ ప్రెస్ హైవే నిర్మాణంలో ఉంది. కోలకత్తా- చెన్నై ఎక్స్ ప్రెస్ హైవే ఈ ప్రాంతం మీద నుంచే వెళ్తుంది. 2014 వరకు రాష్ట్రంలో 4 వేల



కి.మీ. జాతీయ రహదారి ఉంటే ఇప్పుడు అది తొమ్మిది వేలకు పెరిగింది. కర్నూలులో ట్రిపుల్ ఐటీ, తిరుపతిలో ఐఐటీ, ఐసర్, విశాఖలో ఐఐఎం స్థాపించాం. పెట్రోలియం విశ్వవిద్యాలయం, పూడిమడకలో గ్రీన్ ఎనర్జీ పార్క్ కు అనుమతులు ఇచ్చాం. నక్కపల్లిలో బల్క్ డ్రగ్స్ పార్క్ ప్రారంభానికి రూ. వెయ్యి కోట్లు అందించాం. దీనివల్ల పెట్టుబడులు పెరిగి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. విశాఖ ప్రత్యేక రైల్వే జోన్ కు కేంద్రం ఆమోదం తెలిపి భూమి కేటాయించమని కోరితే రాష్ట్రం ప్రభుత్వం ఇప్పటి వరకు భూమి కేటాయించలేకపోయింది. కేంద్ర ప్రభుత్వంగా మేము రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే వైసీపీ ఎందుకు చేయలేకపోతోంది. వాళు అభివృద్ధి పనులు చేయకపోగా.. మేము చేస్తున్న పనులకు మోకాలడ్డుతున్నారు.

### కేంద్రం 24 లక్షల ఇళ్ళు మంజూరు చేసింది

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద రాష్ట్రంలో పేదలకు 24 లక్షల ఇళ్లు మంజూరు చేస్తే అందులో సగం కూడా వైసీపీ ఇవ్వలేదు. పేదల బాధలు మోదీ తీరుస్తుంటే... వీళ్లకు బాధ కలుగుతోంది. వైసీపీది ఒకటే అజెండా అవినీతి... అవినీతి. వాళ్లకు అవినీతి తప్ప అభివృద్ధి పట్టదు. ఇందుకు ఉదాహరణే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు. 8 వేల ఎకరాలకు నీరందించే ఈ ప్రాజెక్టును వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఆయన తండ్రి నుంచి రాజకీయ వారసత్వం తీసుకున్న జగన్.. ఆయన ప్రారంభించిన ప్రాజెక్టును మాత్రం పూర్తి చేయలేకపోయాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుది అదే పరిస్థితి. కేంద్రం ఇప్పటి వరకు రూ. 15 వేల కోట్లు అందించింది. ప్రాజెక్టు పనులు సకాలంలో చేయడంలోనూ, నిర్వాసితులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది.

### చెరకు రైతుల బతుకుల్లో వెలుగులు నింపుతాం

రాష్ట్రం, ముఖ్యంగా అనకాపల్లి ప్రాంతం చెరకు సాగుకు కేంద్రంగా ఉంది. ఈ ప్రాంతంలో అనేక చక్కర కర్మాగారాలు మూతపడ్డాయి. ప్రభుత్వ విధానాల వల్ల చెరకు పంటను పండించాలంటేనే రైతులు భయపడే స్థాయికి వెళ్లారు. సకాలంలో బిల్లులు చెల్లించకుండా వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెరకు రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతాం. పెట్రోల్ లో ఇథనాల్ కలపడాన్ని ప్రోత్సహిస్తున్నాం. దీనివల్ల రూ. 8 వేల కోట్లు చెరకు రైతులకు అందుతాయి. భారీగా లబ్ధిపొందుతారు. మత్స్యకారుల అభ్యున్నతి కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేస్తాం. కిషాన్ క్రెడిట్ కార్డులు అందిస్తాం. ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్లు పెంచి ఆర్థికంగా ఆదుకుంటాం.

### హద్దులు లేని అవినీతే కాంగ్రెస్,
### వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీల గుర్తింపు

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కాంగ్రెస్ పోయిందని సంతోషించేలోపు వైఎస్ఆర్ కాంగ్రెస్ వచ్చింది. కాంగ్రెస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు వేరు వేరు కాదు. రెండు పార్టీల గుర్తింపు ఒక్కటే అదే హద్దులు లేని అవినీతి. కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటకలో భూ మాఫియా రాజ్యమేలుతుంటే... వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ల్యాండ్, శాండ్, వైన్ మాఫియా రాజ్యమేలుతోంది. కాంగ్రెస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీల హయాంలో మన సంస్కృతిపై దాడి జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ రామమందిర ప్రారంభోత్సవ ఆహ్వానాన్ని బహిరంగంగా తిరస్కరిస్తే... ఇక్కడ ఏకంగా దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయి. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దేవాలయాలపై దాడులను ఆపుతామ"ని హామీ ఇచ్చారు.

# ఏపీని లూటీ చేసిన జగన్ సర్కార్

(మొదటిపేజీ తరువాయి..)

వైసీపీ సర్కార్ మాత్రం ఏమీ చేయడం లేదని విమర్శించారు. విశాఖ రైల్వే జోన్ ఆఫీస్‌కి వైసీపీ సర్కార్ భూమి కూడా ఇవ్వలేదని, కేంద్రం భారీగా ఇళ్లు ఇచ్చినా ఈ ప్రభుత్వం నిర్మించలేదని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టును జగన్ తండ్రి ప్రారంభించారని, పోలవరం నిర్మాణాన్ని మాత్రం జగన్ అడ్డుకుంటున్నారని ఆరోపించారు.

వైసీపీ ప్రభుత్వం నిర్వాకం కారణంగా ఏపీలో అనేక చక్కెర పరిశ్రమలు మూత పడ్డాయని, వైసీపీ ప్రభుత్వ విధానాలతో చెరుకు రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని విమర్శించారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో చెరుకు రైతుల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు. వైసీపీ, కాంగ్రెస్ రెండూ ఒక్కటేనని, కర్ణాటకలో ట్యాంకర్, భూమాఫియా ప్రభుత్వం నడుస్తుంటే ఏపీలో శాండ్, ల్యాండ్ మాఫియా విజృంభిస్తోందని ఆరోపించారు.

రాజమండ్రిలో ఎన్డీయే కూటమి నిర్వహించిన ఎన్నికల సభలో మోదీ తెలుగులో తన ప్రసంగం ప్రారంభించారు. ఈ మోదీ సందర్భంగా ఏమన్నారంటే..

నా ఆంధ్రా కుటుంబసభ్యులకు నమస్కారాలు. ఈ నేల నుంచే ఇప్పుడు సరికొత్త చరిత్రను లిఖించబోతున్నాం. దేశంలో, ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుంది. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ అధికారం. మే 13న ఏపీలో కొత్త అధ్యాయం కాబోతుంది.

ఏపీలో మద్యనిషేధం పేరు చెప్పి వైసీపీ అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చాక మద్యం సిండికేట్‌గా తయారయ్యారు. వైసీపీ ప్రభుత్వంలో అవినీతి జెడ్ స్పీడ్‌తో పరిగెత్తింది. మూడు రాజధానులు చేస్తామన్నారు.. ఒక్కటీ చేయలేదు. మూడు రాజధానుల పేరుతో ఏపీని లూటీ చేసిన వైసీపీ. అవినీతి నిర్వహణ చేయడం తప్ప.. వైసీపీ ప్రభుత్వానికి ఆర్థిక నిర్వహణ తెలియదు.

రాష్ట్ర ఖజానాను వైసీపీ ప్రభుత్వం ఖాళీ చేసింది. రాజధాని






నిర్మాణానికి కేంద్రం రూ. 15వేల కోట్లు ఇవ్వాలని భావించింది. కేంద్ర నిధులను వైసీపీ సర్కారు అందుకోలేకపోయింది. మోదీ గ్యారెంటీ..బాబు నాయకత్వం, పవన్ విశ్వాసం ఏపీకి అవసరం.

కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పదేళ్ల క్రితం దేశాన్ని కాంగ్రెస్ పార్టీ అథోగతిపాలు చేసింది. ఈడీ..ఈడీ..అంటూ ఇండి కూటమి గగ్గోలు పెడుతోంది. కాంగ్రెస్ నేతల దగ్గర గుట్టలకొద్దీ డబ్బు బయటపడుతోంది. కాంగ్రెస్ నేతల డబ్బును మిషన్లు కూడా లెక్కపెట్టలేకపోతున్నాయి.





| స్కీం | వైసీపీ ఇచ్చే ఏడాది లబ్ధి | టిడిపి ఇచ్చే ఏడాది లబ్ధి |
|---|---|---|
| రైతులకు | రైతు భరోసా - రూ.16,500/ - | అన్నదాత - రూ.20,000/- |
| కౌలు రైతులకు | రైతు భరోసా - రూ.16,500/ - | అన్నదాత - రూ.20,000/- |
| వృద్ధాప్య పెన్షన్లు | రూ.3500/- (2029లో) | రూ. 4000/- (2024 జూన్ నుంచే) |
| దివ్యంగుల పెన్షన్లు | రూ.3500/- (2029లో) | రూ. 6000/- (2024 జూన్ నుంచే) |
| పిల్లలు బడికి వెళ్తే (ఇద్దరు పిల్లలు) | అమ్మఒడి - రూ.17,000/- | తల్లికి వందనం - రూ.30,000/- |
| మహిళలకు | చేయూత - రూ.16,500 /- (45-60 ఏళ్ళ మధ్య) | మహాశక్తి - రూ.18,000/- (18-60 ఏళ్ళ మధ్య) |
| ఆర్టీసీ ప్రయాణం | లేవు | మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం |
| గ్యాస్ సిలిండర్లు | లేవు | దీపం - 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం |
| ఇళ్లు | ఒక్క ఇల్లు కట్టలేదు | 40 లక్షల ఇళ్ళ నిర్మాణం |
| పెళ్లి కానుకలు | రూ.50,000 /- | రూ. 1,00,000/- |
| వాలంటీర్ల జీతాలు | రూ.5,000 /- | రూ. 10,000/- |
| అన్న క్యాంటీన్లు | లేవు | రూ.15 కే మూడు పూటలా భోజనం |
| డీఎస్సీ | లేవు | మొదటి సంతకం డీఎస్సీ పైనే |

# ఏపీ కొత్త డీజీపీగా హరీశ్ కుమార్ గుప్తా

(మొదటిపేజీ తరువాయి..)

ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర సీఎస్ జవహర్ రెడ్డికి ఈసీ సమాచారం అందించింది.

కాగా, కేవీ రాజేంద్రనాథ్ రెడ్డిని బదిలీ చేసిన నేపథ్యంలో, ముగ్గురు సీనియర్ ఐజీల జాబితా పంపాలని ఈసీ ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. దాంతో, ఏపీ ప్రభుత్వం సీనియారిటీ ప్రకారం ద్వారకా తిరుమలరావు, హరీశ్ కుమార్ గుప్తా, మాదిరెడ్డి ప్రతాప్ ల పేర్లను సిఫారసు చేసింది. అయితే, ఎన్నికల సంఘం ఈ జాబితా నుంచి హరీశ్ కుమార్ గుప్తాను ఏపీ డీజీపీగా ఎంపిక చేసింది.

హరీశ్ కుమార్ గుప్తా 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ఆయన ప్రస్తుతం హోంశాఖ కార్యదర్శిగా ఉన్నారు. తాజా నియామకం నేపథ్యంలో, తక్షణమే డీజీపీగా విధుల్లో చేరాలని హరీశ్ కుమార్ గుప్తాను ఈసీ ఆదేశించింది. దానితో ఆయన డీజీపీగా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

# పనులు అడిగానని నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తా..

(మొదటిపేజీ తరువాయి..)

సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం విలేఖరుల సమావేశంలో తనపై వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. తాను పనులు అడిగానని అంటున్న వారికి ముందు తనపై మాట్లాడుతున్నందుకు ఎంత అందుతున్నాయో చెప్పాలని నిలదీశారు. వెయ్యి ఏంటి రూ. 10 వేల కోట్ల వర్క్ అడిగానని కూడా చెబుతారు. నేను ఒక్క పైసా సాయం అడగలేదు.. నిరూపిస్తే రాజకీయాలు వదిలేసి వెళ్లిపో తానని సవాల్ విసిరారు. వీళ్లు ఊసరవెల్లులు...అవసరానికి వాడుకుంటారు. అవసరం తీరాక పుట్టుకనే అనుమానిస్తారు. తల్లి విజయమ్మపై సైతం నిందలు వేశారు. ఒకసారి ఆలోచన చేయండి. వైఎస్ మరణం వెనుక రిలియన్స్ హస్తం ఉందని ఇదే జగన్ అన్నాడు. అందరు నమ్మి ఆ సంస్థపై దాడులు కూడా చేశారు. కేసుల్లో కూడా ఇరుకున్నారు. సీఎం అయ్యాక ఆ సంస్థ చెప్పిన వాళ్లకు ఎంపీ పదవి ఇచ్చారు. వివేకా హత్య తర్వాత సీబీఐ విచారణ అడి. సీఎం అయ్యాక విచారణ వద్దన్నారు. అప్పుడొక మాట... ఇప్పుడొక మాట. వైఎస్ పేరును పొన్నవోలుతో చార్జిషీట్‌లో పెట్టించి ఆయనకు అడిషనల్ అడ్వొకేట్ జనరల్ పదవి ఇచ్చారు. సొంత తండ్రిపై చార్జిషీట్ వేయించిన కొడుకు ఎక్కడ్కెనా ఉన్నాడా అని ప్రశ్నించారు. నా భర్త అనిల్‌పై అవినాష్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ల్యాండ్ క్రూజర్‌లో వెళ్లి కలిశాడట. ఆయన లాగా అర్ధరాత్రి గొడ్డలితో వెళ్లడం మాకు చేతకాదు అని కౌంటర్ ఇచ్చారు. అనిల్ కలవలేదు. మీరు రుజువు చేయలేదు. అనిల్‌కు ఏ ఇంటికి వెళ్లాల్సిన అవసరం లేదని హితవుపలికారు.

# అనంతపురం డీఐజీపై బదిలీ వేటు

**అనంతపురం, మహానాడు:**
అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డిపై ఈసీ బదిలీ వేటు వేసింది. ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా వ్యవహరి స్తున్నారని, వైసీపీ నాయకులకు అనుకూలంగా పనిచేస్తున్నారని టీడీపీ నాయకులు ఇటీవల ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయనను తక్షణమే విధుల నుంచి తప్పుకోవాలని ఆదేశించింది. ఎన్నికల విధులు అప్పగించొద్దని ప్రభుత్వానికి సూచించింది. ఆయన స్థానంలో ప్రత్యామ్నాయంగా నియామకానికి పలువురి పేర్లను సిఫారసు చేస్తూ ప్రతిపాదనలు పంపాలని కోరింది.



# మోదీ గ్యారంటీకి వారంటీ అయిపోయింది...

(మొదటిపేజీ తరువాయి..)

ఉన్నా కిషన్‌రెడ్డి అంబర్‌పేట్ బ్రిడ్జి ఎందుకు పూర్తి చేయించలేదు? హైదరాబాద్ నగరంలో వరద లు వస్తే అణా పైసా పేదలకు ఇప్పించలేదు? బండి పోతే బండి ఇస్తానన్న అరగుండు జాడ లేకుండా పోయారు. కిషన్ రెడ్డి మళ్లీ ఎంపీ అయినా హైదరాబాద్ నగరానికి, అంబర్‌పేట్‌కు ఒరిగేదేం లేదు. కాంగ్రెస్ హయాంలోనే ఈ నగరం విశ్వనగరంగా అభివృద్ధి చెందింది.

ఔటర్ రింగ్ రోడ్డు, అంతర్జాతీయ విమానాశ్ర యం నిర్మాణం జరిగింది. వచ్చే బతుకమ్మ పండుగ అంబర్‌పేట్ బతుకమ్మ కుంటలోనే జరిగేలా చేసే బాధ్యత నాది..కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయం.. రాహుల్ ప్రధాని కావడం ఖాయం ..దానం నాగేందర్‌ను లక్ష మెజార్టీతో గెలిపిస్తే కేంద్రమంత్రిని చేసే బాధ్యత తనదని తెలిపారు. మోదీ గ్యారం టీకి వారంటీ అయిపోయింది..మన దేశంలో ఆకలి కేకలు ఎక్కువని సర్వేలు తేల్చాయన్నారు. బీఆర్ఎస్ పని అయిపోయింది.. అది చచ్చిన పాముతో సమానం. కాంగ్రెస్ ఏమీ చేయలేదని కేటీఆర్ అంటుండు. కేటీఆర్.. నువ్ చీర కట్టుకుని ఆర్టీసీ బస్సు ఎక్కు...నిన్ను టికెట్ అడిగితే కాంగ్రెస్ గ్యారంటీలను అమలు చేయనట్లు... అడగకపోతే గ్యారంటీలు అమలు చేసినట్లని సమాధానమిచ్చారు. తండ్రి, కొడుకులు ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు. మోసాల కాలం చెల్లింది..ఇక మిమ్మల్ని నమ్మేవారు ఎవరూ లేదు. తెలంగాణకు బీజేపీ ఇచ్చింది గాడిద గుడ్డే..దానికి కర్రు కాల్చి వాత పెట్టాలని పిలుపునిచ్చారు.

# వైఎస్ షర్మిలపై పోలీసులు కేసు నమోదు

**కడప,మహానాడు:**
ఎన్నికల నేపథ్యంలో వైఎస్ వివేకా హత్య కేసు గురించి ప్రస్తావించకూడదని కడప కోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కోర్టు ఆదేశాలను ధిక్కరించిన ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్, కడప పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి వైఎస్ షర్మిలపై బద్వేల్ పీఎస్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు.

వైఎస్ షర్మిల, వివేకా హత్య కేసును ప్రస్తావించారని అధికారులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు బద్వేల్ పోలీస్ స్టేషన్‌లో ఆమెపై కేసు నమోదైంది. మే 2వ తేదీన బద్వేల్ బహిరంగ సభలో వైఎస్ వివేకా హత్య కేసు గురించి ప్రసంగించారని, షర్మిలపై బద్వేల్ నోడల్ అధికారి, మున్సిపల్ కమిషనర్‌లు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. ఎఫ్ ఐఆర్ 168 , ఐపిసి సెక్షన్ 188 కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

3

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 07, మే 2024






## వికసిత్ భారత్ మోదీ కల

# వికసిత్ ఏపీ చంద్రబాబు, పవన్ లక్ష్యం

- ధ్వంసమైన రాష్ట్రాన్ని నమో సహకారంతో ముందుకు తీసుకెళ్తాం
- రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించండి
- 5 ట్రిలియన్ ఎకానమీలో మేము కూడా భాగస్వాములం అవుతాం
- వేమగిరి ఎన్నికల ప్రచారసభలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్
- మోడీకి వెంకన్న విగ్రహం బహుకరించి మంగళగిరి కండువా కప్పిన లోకేష్

**రాజమహేంద్రవరం,మహానాడు:**

వికసిత్ భారత్ మోదీ కల ... వికసిత్ ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లక్ష్యమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. రాజమండ్రి సమీపంలోని వేమగిరిలో ప్రధాని మోడీతో కలిసి ఆయన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడీకి వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని బహుకరించి మండగళగిరి కండువాతో సత్కరించారు.

అనంతరం లోకేష్ మాట్లాడుతూ... ఈ వేదికపై విశ్వజిత్ నరేంద్ర మోడీజీ ఉన్నారు. విశ్వజిత్ అంటే విశ్వాన్ని జయించిన వారని అర్థం. నరేంద్రమోడీ గొప్పతనం వల్ల ఈ రోజు ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూస్తోంది. రాజ



మహేంద్రవరం పేరులోనే రాజసం ఉంది. గోదావరి జిల్లాల ప్రజలకు మంచి మనస్సు ఉంటుంది. మీ మమకారం, వెటకారం రెండూ సూపర్, నరేంద్ర మోదీ మన ఆత్రేయపురం పూతరేకులు, తాపేశ్వరం ఖాజా రుచిచూడాలని కోరుతున్నా. మా స్వీట్లు కేవలం భారత్ లోనే కాదు, ప్రపంచదేశాలకు కూడా ఎగుమతి అవుతున్నాయి.

2014 లో రాష్ట్ర విభజన తర్వాత కట్టుబట్టలతో మనల్ని బయటకి గెంటేశారు. కుర్చీ ఎక్కడుందో, టేబుల్ ఎక్కడుందో వెదుక్కోవడానికే 6 నెలలు పట్టింది. చంద్రబాబు అనుభవంతో పరిస్థితులను చక్కదిద్దారు. అమరావతి నిర్మాణం ప్రారంభించారు. పోలవరం జెట్ స్పీడ్ తో 72 శాతం పూర్తి చేసారు. మోదీ సహకారంతో అనేక జాతీయ సంస్థలను రాష్ట్రానికి తీసుకొచ్చారు. ఒకే రాజధాని – అభివృద్ధి వికేంద్రీకరణ అనే నినాదంతో అన్ని జిల్లాలను అభివృద్ధి చేసాం. విశాఖపట్నాన్ని ఐటీ హబ్ గా, రాయలసీమ ను ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ హబ్ గా, గోదావరి జిల్లాలను ఆక్వా హబ్ గా... ఇలా ప్రతి జిల్లాకు ఒక ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి చేసాం.

అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు. కియా, ఫ్యాక్స్ కాన్, టిసిఎల్, హెచ్ సి ఎల్, హీరో, అశోక్ లేల్యాండ్ లాంటి ఎన్నో పరిశ్రమలు తీసుకొచ్చింది మన బ్రాండ్ సిబిఎన్. ఆయన ప్రతి రోజు మీ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచిస్తారు..మీ పిల్లలకు ఉద్యోగాలు కల్పిస్తే మీ కుటుంబం పరిస్థితులు మారతాయని బలంగా నమ్ముతారు.

### ఒక్కఛాన్స్ మాయలో మోసపోయిన ప్రజలు

2019 ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ మాయలో పడి ప్రజలు మోసపోయారు. ప్రపంచంలో ఉన్న అనేక దేశాలు మోదీ గారిని, ఇండియాని ఆదర్శంగా తీసుకుంటే, మన తుగ్లక్ ఆఫ్రికా ని ఆదర్శంగా తీసుకున్నారు. తాను కూర్చున్న కొమ్మనే తాను నరుకున్నాడు. మూడు రాజధానులు అని అమరావతి ని చంపేసారు. జగన్ పాలనలో మొదటి బాధితులు యువతే. ఒక్క కంపెనీ తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను బెదిరించి తరిమేశారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకి కేంద్రం ఓకే అన్నా రాష్ట్రం భూమి కేటాయించలేదు, మంగళగిరిలో ఉన్న ఎయిమ్స్ కి కనీసం నీళ్లు కూడా ఇవ్వలేదు.

ఎన్నికల ముందు మాట తప్పను ... మడమ తిప్పను అన్నాడు. ఇప్పుడు మోసానికి ప్యాంటు , షర్ట్ వేస్తే అచ్చం జగన్ లా ఉంటుంది. ప్రజల్ని, రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ప్రజాగళం ఏర్పడింది. పొత్తు కోసం త్యాగం చేసి మొదటి అడుగు వేసింది మన పవర్ స్టార్ పవనన్న. ప్రశ్నించే గొంతుక పవనన్న... ప్రజల తరపున పోరాడేది పవన్ అన్న. రాష్ట్రాన్ని రాబోయేరోజుల్లో మీ సహకారంతో సంక్షేమం – అభివృద్ధిని జోడెద్దుల బండిలా ముందుకు తీసుకువెళతాం.

### మోడీ అంటే పవర్ ఆఫ్ ఇండియా

తెలుగు జాతి పౌరుషాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది




స్వర్గీయ నందమూరి తారకరామారావు, భారత దేశం పౌరుషాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది నరేంద్రమోడీ .విశ్వజిత్ నరేంద్రమోడీ వల్ల ఈనాడు ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తోంది. దేశానికి నరేంద్ర మోదీ అవసరం ఎందుకో ప్రజలంతా తెలుసుకోవాలి. నమో (నరేంద్రమోడీ) అనే అక్షరాలు ఈరోజు భారతదేశం దశదిశ మార్చేశాయి. మోదీ అంటే పవర్ ఆఫ్ ఇండియా. మోదీ అంటే ప్రైడ్ ఆఫ్ ఇండియా. మోదీ అంటే ఆర్కిటెక్ట్ ఆఫ్ మోడ్రన్ ఇండియా. మోదీ ఒక సామాన్య కుటుంబం నుండి ఎదిగిన వ్యక్తి అందుకే సామాన్యుడు పడే కష్టం ఆయనకు తెలుసు.

మన దేశానికీ ఏం కావాలో మోదీకి తెలుసు ... పేదరికం



లేని భారతదేశం మోదీ కల. ఒక మనిషికి కేవలం చేపలు ఇస్తే అతనికి ఒక రోజు ఆహారం లభిస్తుంది. చేపలు పట్టడం నేర్పిస్తే జీవితకాలం అతడికి ఆహారం దొరుకుతుంది. మొదటిరోజు నుంచే మోడీజీ ఈ లక్ష్యంతో పనిచేస్తున్నారు. ఒక పక్క సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తూనే, మరో పక్క పేదరిక నిర్మూలనకు అనేక కార్యక్రమాలు చేపట్టారు. సంక్షేమం, అభివృద్ధిని బ్యాలెన్స్ చేసి దేశాన్ని ఒక బలమైన శక్తిగా నిలబెట్టారు.

ప్రధాన మంత్రి అన్న యోజన, ఆవాస్ యోజన, ఉజ్వల్ యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, పిఎం ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్ వంటి పథకాలతో సంక్షేమానికే కొత్త నిర్వచనం చెప్పారు. సంక్షేమ పథకాలను అందిస్తూనే.....దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా మార్చడానికి మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా, గతి శక్తి, భారత్ మాల వంటి అభివృద్ధి కార్యక్రమాలు తెచ్చి సంపద సృష్టించారు. ఈరోజు సౌత్ , నార్త్ , ఈస్ట్ , వెస్ట్ అందరి నోటా ఒకటే మాట... నమో గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్స్.

### రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి సహకరించండి

ఈరోజు రాష్ట్రం ఎదుర్కొంటున్న కొన్ని కీలక సమస్యలను మోడీజీ దృష్టికి తీసుకువస్తున్నాను. 1. నిరుద్యోగం (నా పాదయాత్రలో ఎంతోమంది ప్రజలు తమ బిడ్డలకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు). రాబోయే అయిదేళ్లలో మేము 20 లక్షల ఉద్యోగ కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందుకు మీవంతు సహకారం కావాలి. 2. గంజాయి – డ్రగ్స్ ( ప్రస్తుత పాలక పక్షం మన రాష్ట్రాన్ని గంజాయి రాజధానిగా చేసింది) గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ కు మీ సహకారం అందించాలి. 3. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం పూర్తికి సహకారం అందించండి. 4. కేంద్రం నుండి వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి నిధులు కేటాయించండి. 5. దేశాన్ని 5 ట్రిలియన్ ఎకానమీగా తయారుచేయాలన్న మీ సంకల్పంలో మేము భాగస్వాములమవుతాం. 6. రాష్ట్రాలుగా పోటీపడి దేశాన్ని బలోపేతం చేయాలన్న మీ మాటలు నాకు స్ఫూర్తి. 7. ఇతర రాష్ట్రాలతో పోటీపడి అభివృద్ధి సాధించేందుకు మీవంతు సహాయ,సహకారాలు అందించండి. 8. ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్... అబ్కీ బార్ 400 పార్. 400 సీట్లు అధిగమించాలన్న మీ లక్ష్యసాధనలో ఎపి ప్రజలు భాగస్వామలవుతారు. రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి మీ వంతు సహాయ, సహకారాలు అందించాలని లోకేష్ విజ్ఞప్తిచేశారు.

---

## తెలంగాణలో బీజేపీకి

# టీడీపీ మద్దతు

- టీడీపీ-బీజేపీ నేతల భేటీ
- ఉమ్మడిగా ప్రెస్‌మీట్

**హైదరాబాద్,మహానాడు:**

తెలంగాణలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి తెలుగుదేశం మద్దతిస్తున్నట్లు ప్రకటించింది. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు అరవింద్ కుమార్ గౌడ్, సీనియర్ నేతలు సాయిబాబా, కాట్రగడ్డ ప్రసూన, శ్రీపతి సతీష్‌తో తెలంగాణ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి హైదరాబాద్‌లోని ఎన్టీభవన్‌లో సమావేశమయ్యారు. ఎన్నికల ప్రచారంలో కూటమి ఓట్ల బదిలీ, ఎన్నికల ప్రచార సభల్లో టీడీపీ భాగస్వామ్యం తదితర అంశాలపై చర్చించారు. అనంతరం ఉమ్మడిగా మీడియాతో మాట్లాడారు.

ఈ సందర్భంగా చింతల రామచంద్రారెడ్డి మాటాడుతూ.. అభివృద్ధి విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ మాదిరిగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా పని చేస్తున్నారని అన్నారు. ఎలాంటి భేషజాలు పెట్టుకోకుండా టీడీపీ నేతలు సమష్టిగా పనిచేయాలని సూచించారు. లోక్‌సభ ఎన్నికల్లో టీడీపీ నేతలు, కార్యకర్తలు బీజేపీకి సహకరించాలని కోరారు. తెలంగాణలో టీడీపీ ఓటు బ్యాంకు బీజేపీకి మళ్లే విధంగా కృషి చేయాలని అన్నారు.

టీడీపీ ఓటు బ్యాంకు ఇతర పార్టీలకు మళ్లకుండా చూడాలని అన్నారు. ఈ ఎన్నికల్లో వేరే పార్టీలకు ఓటు వేస్తే తమ రెండు పార్టీలకు కూడా నష్టమేనని చెప్పారు.ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలని.. చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ఆయన ఆకాంక్షించారు.

సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థి కిషన్ రెడ్డికి టీడీపీ నేతలు ఇస్తున్న మద్దతు శుభ పరిణామమని అన్నారు. ఈనెల 10వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్‌లో పర్యటిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ కేడర్ కూడా భారీగా పాల్గొనాలని చింతల కోరారు. పార్లమెంటు ఎన్నికల్లో టీడీపీ ఓట్లు బీజేపీకి బదిలీ అయ్యేలా కార్యాచరణ రూపొందిం చాలని టీడీపీని కోరినట్లు చింతల వెల్లడించారు.

---





# కొండంత అండగా ఉంటా..

- కొండప్రాంత వాసుల కష్టాలు తీరుస్తా
- విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి

**విజయవాడ,మహానాడు:**

కొండప్రాంత వాసుల కష్టాలు తీరుస్తానని, వారికి అండగా ఉంటానని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి భరోసా ఇచ్చారు.. ప్రచారంలో భాగంగా 46 డివిజన్ భిమన వారిపేట కొండ ప్రాంతాల్లో పర్యటించారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. త్రాగునీరు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని మౌలిక సదుపాయాలను కల్పించాలని సుజనాను స్థానికులు కోరారు. రేషన్ కార్డులు కూడా లేవని వాపోయారు. ఇంతకు ముందు ఎవరూ వెళ్ళని విధంగా కొండపై ప్రతి ఇంటికీ సుజనా వెళ్ళారు. అందరి సమ స్యలను ఓపికగా విన్నారు. వారి కష్టాలను తెలుసు కున్నారు.. వైసీపీ ప్రభుత్వం వచ్చాక తమ పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని, తమను జగన్ విస్మరించారని కొండప్రాంత వాసులు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. ఎన్నికల్లో తనకు ఓటేసి గెలిపించాలని, ప్రతి సమస్యనూ పరిష్కరిస్తానని సుజనా హామీ ఇచ్చారు.. విజయవాడ చరిత్రలో ఇప్పటి వరకు కొండ ప్రాంతాల్లో ఏ నాయకుడూ తిరగనంతగా సుజనా ఇంటింటికీ వెళ్తున్నారు. చివరికి జాతీయ మీడియా కూడా సుజనా పర్యటనకు భారీగా ప్రాధాన్యం ఇచ్చింది.





---



## ఖమ్మం జిల్లాకు చుక్కనీరివ్వని

# దుర్మార్గుడు కేసీఆర్

- రాష్ట్రంలో బీఆర్ఎస్ అడ్రస్ గల్లంతు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క

**మధిర, మహానాడు:**

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మధిర నియోజకవర్గం బోనకల్లు మండల కేంద్రంలో సోమవారం జరిగిన కార్నర్ మీటింగ్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు. ఇవాళ కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిసి పార్లమెంటు ఎన్నికల్లో నిలబడ్డారు. ఇంకో పార్టీ అభ్యర్థి ఓట్లు అడిగేందుకు స్థానం ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఒక్క సీటు గెలిచే పరిస్థితి లేదు..ఆ పార్టీ అభ్యర్థి కేంద్రమంత్రి ఎలా అవుతాడని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అడ్రస్ గల్లంత్కెంది.. కారు గ్యారేజ్‌కు వెళ్లింది. స్టీరింగ్ ఒకరు, టైర్లు ఒకరు ఊడ తీసుకుని వెళ్లిపోయారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. వైఎస్ రూ.1400 కోట్లతో రాజీవ్, ఇందిరా సాగర్ ఎత్తిపోతల పథకాలు చేపడితే, బీఆర్ఎస్ ప్రభుత్వం రీ డిజైన్ పేరుతో 25 వేల కోట్లకు అంచనాలు పెంచారు. ఇప్పటివరకు ఎనిమిది వేల కోట్లు ఖర్చు చేసి ఖమ్మం జిల్లాకు చుక్క నీరు అందించని దుర్మార్గులు బీఆర్ఎస్ పాలకులు అని ధ్వజమెత్తారు. పదేళ్లు పాలించిన మీరు ఏనాడ్కెనా మొదటి వారంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు వేశారా..రెండు నెలల నుంచి మొదటి తేదీనే జీతాలు వేస్తున్నట్లు తెలిపారు.

ఎన్నికల కోడ్ ముగియగానే ఎమ్మెల్యేలు ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజలు చేస్తారని వివరించారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 07, మే 2024

## కూటమికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధం

- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.వి.బి.రాజేంద్రప్రసాద్

**ఉయ్యూరు, మహానాడు:**

కూటమికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధం ఉన్నారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.వి.బి.రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, పెనమలూరు నియోజకవర్గం అభ్యర్థి బోడె ప్రసాద్‌ను గెలిపించాలని సోమవారం ఆయన జిల్లా పార్టీ అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావుతో కలిసి ప్రచారం నిర్వహించారు. బాలశౌరి, బోడె ప్రసాద్ కూడా పాల్గొన్నారు. జగన్ నిరంకుశ పాలనకు విసిగిపోయిన ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వస్తాయా, ఈ జగన్ ప్రభుత్వాన్ని ఎప్పుడు గద్దె దింపుదామా అని ఎదురు చూస్తున్నారన్నారు. ఈరోజు ఉయ్యూరులో ఇంత పెద్దఎత్తున స్వచ్ఛందంగా ప్రజలు బయటకు వచ్చి కూటమికి మద్దతు తెలుపుతున్నారంటే తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఎంత బలంగా కోరుకుంటున్నారో అర్థమవుతుందన్నారు. ఎన్డీఏ కూటమి



ప్రభంజనం ఆపడం ఎవరివల్లా కాదని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఓటమి భయంతోనే రోత రాతలు

- సాక్షి కథనంపై పరువు నష్టం దావా వేస్తాం
- బీజేపీ నేతలు పైలా, బేసు, అడ్డూరి

**విజయవాడ,మహానాడు:**

అభూత కల్పనతో, తాడేపల్లి డైరెక్షన్‌లో సాక్షిలో ప్రచురితమైన కథనంపై పరువు నష్టం దావా వేస్తామని బీజేపీ నాయకులు హెచ్చరించారు. బీజేపీ ఎన్నికల కార్యాలయలో నాయకులు పైలా సోమినాయుడు, పోతిన బేస్ కంఠేశ్వరుడు, అడ్డూరి శ్రీరామ్ మీడియాతో మాట్లాడారు. సుజనా చౌదరి గెలుపు ఏకపక్షం కానుందని, కూటమి అధికారం చేపట్టనుందని తెలిసి తట్టుకోలేక అవాస్తవ కథనాలు ప్రచారం చేస్తోందని ఆరోపించారు.

నగరాల కులస్తులు అందరూ ఐక్యంగా ఉండి సుజనా గెలుపునకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల్లో అపోహలు సృష్టించేందుకే ఈ తరహా కథనాలు వండి వారుస్తున్నారని విమర్శించారు. సాక్షి కథనాలను ప్రజలు నమ్మడం లేదని అన్నారు. వెస్ట్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తారన్న నమ్మకంతో సుజనాకు మద్దతుగా తామందరం నిలిచామని, సుజనా గెలుపు నల్లేరుపై నడకనేనని జోస్యం చెప్పారు.

### అబద్ధాల సాక్షి: పోతిన

పశ్చిమ నియోజక వర్గ బీజేపీ అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి)కి నగరాల కులస్తులు సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నారని, సుజనా విజయం ఏకపక్షం కావడంతో తట్టుకోలేక తాడేపల్లి స్క్రిప్ట్ తో సాక్షిలో అభూత కల్పన కథనాలు రాస్తున్నారని బీజేపీ నాయకుడు పోతిన వెంకటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. దశాబ్దాల పాటు కాంగ్రెస్ లో పనిచేసిన తాను తన కుటుంబ రాజకీయ నేపథ్యాన్ని వివరించారు. తాను బీజేపీలో చేరడానికి ప్రధాన కారణం మర్రి శశిధర్ రెడ్డి అన్నారు.

తాను వెస్ట్ సీటు ఆశిస్తే సీపీఐకి కేటాయించడం కూడా తాను పార్టీ వీడడానికి మరొక కారణంగా వివరించారు. సమస్యల పరిష్కారానికి సుజనా సానుకూలంగా స్పందించడం, బీజేపీ సిద్ధాంతాలు నచ్చడంతోనే పార్టీలో చేరినట్టు వివరించారు. సాక్షి కథనాలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తానని, అవసరమైన పక్షంలో వ్యాయ పోరాటం చేసేందుకు కూడా సిద్ధమే అని పోతిన హెచ్చరించారు.

## బుద్ధి, జ్ఞానం ఏమైనా ఈ సీఎంకు ఉన్నాయా?

- కూటమి నుంచి నేను ఆశించింది ఇదే
- అమరావతి పునర్నిర్మాణంతో పాటు, రెండేళ్లలో పోలవరం పూర్తి చేస్తామన్న అమిత్ షా
- ఏపీ అంటే అమరావతి, పోలవరం
- కేంద్రంలోని బిజెపి సహకారంతో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌ల ముందు చూపుతో అభివృద్ధిలో రాష్ట్రం పరుగులు పెట్టడం ఖాయం
- నరసాపురం పార్లమెంట్ సభ్యులు, ఉండి అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రఘురామ కృష్ణంరాజు

**నరసాపురం,మహానాడు:**

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అటకెక్కించిన అమరావతిని పునర్నిర్మిస్తామని, రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని ధర్మవరం సభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొనడం పట్ల నరసాపురం పార్లమెంట్ సభ్యులు, ఉండి అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రఘురామ కృష్ణంరాజు హర్షం వ్యక్తం చేశారు. కూటమి నుంచి నేను ఆశించింది ఇదేనని, ఈ ఆశయం కోసమే కూటమిలో బిజెపి ఉండాలని ఊరుకోవడం జరిగిందన్నారు. ఇదే నేను కలలు కన్న కూటమి అని పేర్కొన్నారు.

అమిత్ షా మాటల ద్వారా కూటమి నిజమైన అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తోందని ప్రజలు భావిస్తున్నారన్నారు. సోమవారం నాడు రచ్చబండ కార్యక్రమంలో భాగంగా రఘురామ కృష్ణంరాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... ఏపీ అంటే అమరావతి, పోలవరం అని నిర్వచించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అభివృద్ధి వైపు రాష్ట్రం పరుగులు పెట్టడం ఖాయమన్నారు.

ఒక చక్కటి రాజధానిని నిర్మించుకుంటే, తెలంగాణ రాష్ట్రానికి హైదరాబాదు నుంచి ఎంత ఆదాయం సమకూరుతుందో, అంతా ఆదాయం సమకూరగలదన్నారు. వెంటనే కాకపోయినా, పదేళ్లలో అన్ని హంగులతో రాజధానిని నిర్మించుకోగలిగితే అదొక పెద్ద సంపదగా మారుతుందన్నారు.

### పోలవరం పూర్తయితే రాష్ట్రం సస్యశ్యామలం

పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయగలిగితే రాష్ట్రం సస్యశ్యామలమవుతుందని రఘురామకృష్ణం రాజు తెలిపారు. కేవలం ఉభయ గోదావరి జిల్లాలకే కాకుండా అటు ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం, ఇటు రాయలసీమ ప్రాంతానికి కూడా సాగు, తాగునీటి ఇబ్బందులను లేకుండా చర్యలు తీసుకోవచ్చునని తెలిపారు. కృష్ణా డెల్టాకు రావలసిన నీరును శ్రీశైలం వద్దనే నిలిపివేసి, పోలవరం ద్వారా కృష్ణా డెల్టాకు నీరు అందివ్వవచ్చునన్న ఆయన, శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు ద్వారా హంద్రీ నీవా సుజల స్రవంతి కి నీటిని తరలించడం ద్వారా రాయలసీమ ప్రాంతం రైతాంగానికి సాగునీటిని సరఫరా చేయవచ్చునని తెలిపారు.

రాయలసీమను మళ్లీ రతనాల సీమగా మార్చవచ్చునని పేర్కొన్నారు. నీటి లభ్యత తక్కువగా ఉండే ప్రాంతంలో బిందు సేద్యాన్ని ప్రోత్సహించడం ద్వారా, శ్రీశైలం నుంచి మళ్లించిన నీటిని నేరుగా వ్యవసాయానికి అందించడం ద్వారా పచ్చని పంటలతో రాయలసీమ ప్రాంతం కళకళలాడే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర నలుమూలల నీటి సౌకర్యం అందుబాటులోకి రావాలంటే పోలవరం పూర్తి చేయడం ఒక్కటే మార్గమని రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

### రాజధాని లేని రాష్ట్రం ఏంట్రా... బాబు?!

రాజధాని లేని రాష్ట్రం ఏంట్రా... బాబు?!, బుద్ధి జ్ఞానం ఏమైనా ఈ ముఖ్యమంత్రికి ఉందా? అంటూ రఘురామకృష్ణం రాజు ప్రశ్నించారు. మూడు రాజధానులని అంటాడు... కానీ రాష్ట్రానికి ఎక్కడా రాజధాని లేకుండా చేశాడు . మాట్లాడితే విశాఖపట్నం వచ్చేస్తాను... కాపురం పెట్టేస్తానని అంటాడన్న రఘురామ కృష్ణంరాజు, తాను లో కాపురం ఉండే అమరావతి మాత్రం రాజధాని కాదని అంటాడని, చివరకు అమరావతిలో నిర్మించిన రోడ్లను తవ్వేశారని మండిపడ్డారు. ఒక్క మాటలో చెప్పాలంటే రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరి మాదిరిగా జగన్మోహన్ రెడ్డి తయారు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్రానికి ఒక అద్భుత రాజధాని నిర్మించాల్సిన అవసరం ఉందన్న రఘురామకృష్ణంరాజు, పోలవరం ప్రాజెక్టును తక్షణమే యుద్ధప్రాతిపదికను పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో మళ్లీ నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రం సహకారంతో అమరావతి పునర్నిర్మాణం, రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తారన్నారు. ఈ దిశగా బిజెపి నాయకత్వం కూడా హామీ ఇచ్చిందని గుర్తు చేసిన ఆయన, రాజమండ్రి సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా హామీ ఇస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

### సర్వేలన్నీ కూటమి విజయాన్ని సూచిస్తున్నాయి

సర్వేలన్నీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని చెబుతున్నాయని రఘురామకృష్ణం రాజు పేర్కొన్నారు. రవి ప్రకాష్ నేతృత్వంలోని ఆర్ టి వి సర్వేలోనూ, చాలామంది నిపుణులు కలిసి చేసే ఫోకస్ సర్వే, ప్రవీణ్ ఆధ్వర్యంలోని రైజ్



సర్వే తో పాటు నేను కూడా రెండు సర్వేలను చేయించాను. ఏ సర్వే అంచనాలను చూసిన కూటమి విజయాన్ని సూచిస్తున్నాయన్నారు. ఒక్క టైమ్స్ నౌ సర్వే మాత్రమే ఏడాదికి ఎనిమిదిన్నర కోట్ల రూపాయల ఆదాయాన్ని సమకూర్చిన జగన్మోహన్ రెడ్డికి అనుకూలంగా సర్వే అంచనాలను వెల్లడిస్తోందని చెప్పారు.

### భూ హక్కు చట్టం గురించి మాట్లాడిన పాపానికి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ లపై కేసులా?

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకు వచ్చిన భూ హక్కు చట్టం గురించి ప్రజలకు వివరించినందుకు ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుతో పాటు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పై కేసులు నమోదు చేయడం, ఈ ప్రభుత్వ ధమనకాండ కు నిదర్శనమని రఘురామకృష్ణంరాజు ఫైర్ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ హక్కు చట్టం గురించి మాట్లాడితే కేసులు నమోదు చేయడం ఏమిటని ప్రశ్నించారు.

చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ లపై కేసులను నమోదు చేసినంత మాత్రాన , ఈ నల్ల చట్టం గురించి ప్రజలకు వివరించేందుకు తెలుగుదేశం పార్టీ , కూటమి నాయకులు ఎవరూ వెనక్కి తగ్గేదే లేదని స్పష్టం చేశారు. ఈరోజు మళ్ళీ నేను కూడా భూ హక్కు చట్టం గురించి మాట్లాడుతున్నానని, ఇంకా చాలామంది కూటమి నాయకులు మాట్లాడుతున్నారని తెలిపారు.

### సీనియర్ మాజీ ఐఏఎస్ అధికారికే ఈ పరిస్థితి ఎదురైతే సామాన్యుల గతి ఏమిటి?

భూ హక్కు చట్టం ప్రత్యక్ష బాధితుడిని నేను అంటూ ఎక్స్ వేదికగా సీనియర్ మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ పివి రమేష్ ట్వీట్ చేశారని రఘురామకృష్ణంరాజు తెలిపారు. డాక్టర్ పివి రమేష్ మూడేళ్లపాటు జగన్మోహన్ రెడ్డి వద్ద వ్యక్తిగత ప్రిన్సిపల్ సెక్రెటరీ హోదా లో పనిచేశారన్నారు . నా తల్లిదండ్రులు చనిపోతే, వారి పేరిట ఉన్న పట్టా భూమిని తన పేరిట మ్యూటేషన్ చేయడానికి రెవెన్యూ అధికారులు తిరస్కరించారని రమేష్ తెలిపారన్నారు. కృష్ణాజిల్లాలోని విన్నకోటలోని తన తల్లిదండ్రుల పేరిట ఉన్న పట్టా భూములను మ్యూటేషన్ చేయమని కోరుతూ, తహసిల్దార్ కు దరఖాస్తు చేసుకోగా తిరస్కరించారని, ఆర్ డి ఓ కు పోస్టులో పంపిన పత్రాలను కనీసం తెరిచి చూడకుండా వెనక్కి పంపారని రమేష్ ఎక్స్ వేదికగా వెల్లడించారన్నారు .

36 ఏళ్ల పాటు రాష్ట్రంలో వివిధ స్థాయిల్లో సేవలు అందించిన ఒక సీనియర్ మాజీ ఐఏఎస్ అధికారికే ఈ పరిస్థితి ఎదురైతే, ఇక సామాన్య వ్యక్తులు, రైతుల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించలేమని రఘురామకృష్ణం రాజు అన్నారు. డాక్టర్ పి వి రమేష్ పట్ల రెవెన్యూ అధికారులు వ్యవహరించిన తీరు దారుణమన్న ఆయన, పి వి రమేష్ 1985 బ్యాచ్ కు చెందిన ఐఏఎస్ అధికారి అని తెలిపారు. షెడ్యూల్ కాస్ట్‌కి చెందిన ఆయన కష్టపడి చదివి ఓపెన్ కేటగిరిలో సొంత రాష్ట్రంలో పోస్టింగ్ సంపాదించుకున్నారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఒక ఎంపీ ప్రాణాలకు రక్షణ లేదని, జిల్లా కలెక్టర్‌గా పని చేసిన అధికారి సొంత భూములను మ్యూటేషన్ చేసే పరిస్థితి లేదన్నారు.

ఈ రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను జగన్మోహన్ రెడ్డి సర్వనాశనం చేశారని, విధ్వంసానికి గురి చేశారని మండిపడ్డారు. భూ హక్కు చట్టం గురించి సీనియర్ మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ పి వి రమేష్ చేసిన ట్వీట్ చాలు, ఈ చట్టం ఎవరి బాగు కోసం, ఎవరు కన్నాలు వేయడానికి తీసుకువచ్చారో అర్థమవుతుందని రఘురామ కృష్ణంరాజు ధ్వజమెత్తారు.

### ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రచారం మంచిది కాదు

అన్నదమ్ముల్లా కలిసి ఉన్న ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే రీతిలో కొంతమంది మత పెద్దలు చేస్తున్న ప్రచారం మంచిది కాదని రఘురామ కృష్ణంరాజు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇటీవల తాను కొన్ని చర్చిలను సందర్శించానని, ప్రార్ధనా మందిరాలలో ప్రచారం నిర్వహించడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని, అందుకే కేవలం చర్చి ఫాదర్ లను కలిసి వారి ఆశీస్సులను తీసుకోవడం జరిగిందని తెలిపారు. అయితే చర్చి నుంచి బయటకు వచ్చిన తర్వాత కొంతమంది నన్ను కలిసి మేము మీకు ఓటు వేస్తే, మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత చర్చిలను, మసీదులను కూల్చివేస్తారట కదా అంటూ ప్రశ్నించారని తెలిపారు.

మేము అధికారంలోకి వచ్చిన తర్వాత చర్చీలు, మసీదుల జోలికి అసలు రామని వాటి కాంపౌండ్ గోడను కూడా తాకమని స్పష్టంగా హామీ ఇవ్వడం జరిగిందన్నారు. బిజెపిని ఉద్దేశించి బహుశా ఈ రకమైన ప్రచారాన్ని కొంతమంది పనిగట్టుకుని చేస్తున్నారని, ఇప్పుడు బిజెపి, టిడిపి, జనసేన కలిసి కూటమిగా పోటీ చేస్తున్నాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రార్థన మందిరాల జోలికి రాదని స్పష్టమైన హామీ నేను ఇస్తున్నానని రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

### జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో దేవాలయాలపై దాడులు ఎన్నో...

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎన్నో దేవాలయాలపై దాడులు జరిగాయని, రథాలను ధ్వంసం చేశారని, శ్రీరాముడి శిరసుని ఖండించారని రఘురామ కృష్ణంరాజు గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో పిచ్చివాళ్లు, తేనెటీగలు, ఉన్మాదుల పేరిట హిందూ దేవాలయాలపై 130 చోట్ల దాడులు జరిగాయని పేర్కొన్న ఆయన, దేవాలయాలపై దాడులు జరిగాయని రానున్న కూటమి ప్రభుత్వ హయాములో చర్చీలు, మసీదులపై దాడులు జరుగుతాయనే ప్రచారం సరి కాదన్నారు. అంతర్వేది రథం దగ్ధం చేస్తే ఎవరికైనా బాధనిపిస్తుందని, శ్రీరాముడి శిరస్సును ఖండిస్తే ప్రతి ఒక్కరూ బాధపడతారన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చర్చిలపై, మసీదులపై దాడులు చేస్తారట కదా అని నన్ను రెండు చోట్ల ప్రశ్నించడం జరిగిందన్న ఆయన, ఎవరైనా మనశ్శాంతి కోసమే ప్రార్థన మందిరాలకు వెళ్తారని , ఎవరి మత విశ్వాసం వారిదన్నారు. ఏ మత విశ్వాసమైనా ఒక్కటేనని, మనకంటే గొప్ప శక్తివంతుడైన భగవంతుడు కాపాడుతాడనేది ప్రతి ఒక్కరి నమ్మకమని తెలిపారు. ప్రార్థన మందిరానికి వెళ్లిన ప్రతి ఒక్కరూ తాను తన కుటుంబం, తన దేశం బాగుండాలని కోరుకుంటారన్నారు. జగన్మోహన్ రెడ్డి వంటి వారు మాత్రమే తాను ఒక్కడినే బాగుండాలని, దేశం, రాష్ట్రం సర్వనాశనం కావాలని కోరుకునే వ్యక్తి అని రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

### కూటమి దెబ్బకు వైకాపా విలవిల

రాష్ట్రంలో కూటమి దెబ్బకు వైకాపా విలవిలలాడుతోందని రఘురామకృష్ణం రాజు తెలిపారు. విజయసాయిరెడ్డి చేసిన ట్వీట్ పరిశీలిస్తే ఈ విషయం స్పష్టం అవుతుందన్నారు. రాష్ట్రంలో బిజెపిని మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు పార్టీని ఎంతో బలోపేతం చేశారని అయినా ప్రస్తుత రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందరేశ్వరి ఆయన నుంచి కనీసం సలహా కూడా తీసుకోవడం లేదని ఎక్స్ వేదికగా విజయసాయి రెడ్డి చేసిన ట్వీట్ హాస్యాస్పదంగా ఉందన్నారు. సోము వీర్రాజు రాజమండ్రిలో ఉన్న ఆయన్ని పట్టించుకోవడంలేదని విజయ సాయి చేసిన వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయన్న రఘురామకృష్ణం రాజు, ఆయన్ని పట్టించుకోవడంలేదని ఈయనకు ఎవరు చెప్పారు అంటూ ఎద్దేవా చేశారు.

నెల్లూరులో విజయసాయిరెడ్డి ఘోరంగా ఓడిపోబోతున్నారు. వేమిరెడ్డి ఘనవిజయం సాధించబోతున్నారన్నారు . రాష్ట్రంలో కూటమి త్రివేణి సంగమంలా ముందుకు దూసుకు వెళ్తోందన్న రఘురామ కృష్ణంరాజు, బిజెపి రాష్ట్ర ప్రస్తుత అధ్యక్షురాలికి, మాజీ అధ్యక్షుడికి మధ్య వైరం ఉన్నట్లుగా చిత్రీకరించేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని ప్రజలు విశ్వసించారన్నారు. అయినా ఎన్నికల పనుల్లో బిజీ గా ఉండే విజయసాయి ట్వీట్ చేస్తారా అంటూ ప్రశ్నించిన ఆయన, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులే విజయసాయి పేరిట ట్వీట్ చేసి ఉంటారన్నారు.

### బాబాయిని హత్య చేయించినట్టుగానే... తెలుగు భాషను హత్య చేసే ప్రయత్నం చేసిన జగన్మోహన్ రెడ్డి

బాబాయిని హత్య చేయించినట్లుగానే తెలుగు భాషను కూడా హత్య చేసేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రయత్నించారని ధర్మవరం సభలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చెప్పారని రఘురామ కృష్ణంరాజు గుర్తు చేశారు. మాతృభాషను అవమానించేందుకు జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుంటామని అమిత్ షా పేర్కొనగా , దానికి సాక్షి దినపత్రిక వక్రీకరణ వార్తలను రాసిందని ధ్వజమెత్తారు. ఇంగ్లీష్ మీడియానికి అమిత్ షా వ్యతిరేకం అనే అర్థం వచ్చే రీతి లో సాక్షి కథనాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచినట్లుగా మాతృభాషలోనే ప్రాథమిక విద్యా బోధన జరగాలని తాను గతంలో పట్టుబట్టడం వల్లే జగన్మోహన్ రెడ్డికి నాకు విభేదాలు వచ్చాయని రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

### సిఎస్ బదిలీతో సజావుగా ఎన్నికలు

రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి బదిలీతో పాటు, మండుటెండల్లో చల్లటి వార్తగా త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బదిలీ వార్తను వింటామని రఘురామ కృష్ణంరాజు అన్నారు. డిజిపి బదిలీ కైతే సీనియర్ ఐపీఎస్ అధికారుల ప్యానెల్ జాబితాను పంపించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బదిలీకి అటువంటి ఇబ్బంది ఏమీ ఉండదని, కేంద్ర ఎన్నికల సంఘమే ఒకరి పేరును సూచిస్తుందని వారు అరక్షణం కూడా ఆలస్యం చేయకుండా పదవి బాధ్యతలను చేపడుతారన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బదిలీతో సజావుగా ఎన్నికలు జరిగే అవకాశం ఉంటుందన్న ఆయన, ఇటువంటి అన్యాయం జరగకుండా ఉండడం కోసమే రెండేళ్లుగా కూటమిలో బిజెపి ఉండాలని నేను కోరుకోవడం జరిగిందన్నారు. కూటమిలో మూడు పార్టీలు కలిసి పోటీ చేయడం జరుగుతోందన్న ఆయన, నాకు ఎమ్మెల్యేగా రాసిపెట్టి ఉన్నట్టు ఉందని అందుకే ఎమ్మెల్యే కాబోతున్నానని తెలిపారు. మా శ్రీనివాస్ వర్మ కచ్చితంగా ఎంపీగా విజయం సాధిస్తారన్నారు.

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎంత దోపిడీకి పాల్పడిందో ధర్మవరం సభలో ప్రసంగించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చెప్పారన్నారు. మద్యపాన నిషేధం అమలు చేస్తానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి మద్యం సిండికేట్లను నిర్వహించారని, అమరావతిని అటకెక్కించి, పోలవరాన్ని పడుకోబెట్టారని అమిత్ షా విమర్శించారని గుర్తు చేశారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
5
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 07, మే 2024




# పశ్చిమను బిల్డప్ చేస్తా

- నిర్మాణదారుల సమస్యలను పరిష్కరిస్తా
- విజయవాడ పశ్చిమ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి

**విజయవాడ:**

నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించి భవన నిర్మాణ కార్మికులకు బిల్డర్లకు అండగా ఉంటానని పశ్చిమ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఏపీ చైర్మన్ నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం భవానీపురం ఎస్ కన్వెన్షన్ సెంటర్లో విజయవాడ బిల్డర్స్ కాంట్రాక్టర్స్ – బిల్డింగ్ వర్కర్స్ ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుజనా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

భవన నిర్మాణదారుల సమస్యలను పరిష్కరించి అసంఘటిత రంగ కార్మికులకు అండగా నిలబడతానన్నారు. జగన్ అనాలోచిత నిర్ణయాలతో నిర్మాణరంగం కుదేలైందని మూడు ముక్కలాటతో అమరావతి పనులు నిలిపివేయడంతో కార్మికులు పొట్ట చేత పట్టుకుని పొరుగు రాష్ట్రాలకి వెళ్ళాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఐదేళ్ల పాలనలో నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేసి పైశాచిక ఆనందం పొందాడన్నారు. రాజధాని అమరావతి నిర్మాణం కొనసాగించి ఉంటే లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించేవన్నారు. నిర్మాణరంగం కుదేలవడం వలన బిల్డర్లు డీలాపడిపోయారని కార్మికులు రోడ్డున పడ్డారన్నారు.

టీడీపీ హయాంలో కళకళలాడిన నిర్మాణరంగం ప్రస్తుతం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. సిమెంట్ ఇసుక స్టీల్ ధరల పెంపు కూడా నిర్మాణాలపై ప్రభావం చూపిందని ధరల నియంత్రణకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. అమరావతిని అభివృద్ధి చేసి నిర్మాణదారులను కార్మికులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఎన్డీయే కూటమిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ లోక్ సభ అభ్యర్థి కేశినేని శివనాథ్, క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు వైవీ రమణారావు. క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ సంయుక్త కార్యదర్శి రమేష్ అంకినీడు, పరుచూరి కిరణ్, బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విజయవాడ ప్రెసిడెంట్ మండవ వసంత్, ప్రతినిధులు రామకోటయ్య, పెనుగొండ సుబ్బారాయుడు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# గొడ్డలి అవినాష్ కావాలా? వైఎస్ బిడ్డ కావాలా?

- వివేకా హంతకులకే శిక్ష పడలేదు.. ప్రజల సంగతేంటి?
- ఆ రోజే ఆయన మాట వింటే ఈ ఘోరం జరిగేది కాదు
- ప్రొద్దుటూరు బహిరంగ సభలో వై.ఎస్.షర్మిలారెడ్డి

**ప్రొద్దుటూరు, మహానాడు**

కడప జిల్లా ప్రొద్దుటూరులో పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా బహిరంగ సభలో ప్రసంగించారు. గొడ్డలి అవినాష్ రెడ్డి కావాలా? కొంగిచాపి న్యాయం అడుగుతున్న వైఎస్ బిడ్డ కావాలా? అని ప్రశ్నించారు. కడప ప్రజలు న్యాయం వైపు నిలబడాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్ తమ్ముడు వివేకాను చంపిన నిందితులకే శిక్ష పడలేదు అంటే...ఇక రాష్ట్ర ప్రజల పరిస్థితి ఏంటి? అని ప్రశ్నించారు. ఆనాడే నేను వివేకా మాట విని ఉంటే ఈ ఘోరం జరిగి ఉండేది కాదన్నారు. ప్రజా కోర్టులో న్యాయం కోసం జరుగుతున్న పోరాటమే కడప ఎన్నికలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ..హంతకుడిని కాపాడుతుంటే ఇక ప్రజల పరిస్థితి ఏంటి? అని ప్రశ్నించారు. సీఎం అలా ఉంటే నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు సైతం గొడ్డళ్లుపట్టుకుని తిరుగుతున్నారని ఫైర్ అయ్యారు.


ప్రొద్దుటూరు అభ్యర్థి అడ్డొస్తే గొడ్డలితో వేస్తాడట...

పొద్దుటూరు వైసీపీ అభ్యర్థి బాగా సంపాదించాడట. యథేచ్ఛగా బెట్టింగ్‌లు..గుట్కామట్కా వ్యాపారం.. దొంగనోట్ల బిజినెస్..మూడు పువ్వులు..ఆరుకాయలుగా దోపిడీలు. దోచుకున్న డబ్బు మొత్తం మీదే.. ఎంత ఇచ్చినా తీసుకోండి. ఆలోచన చేసి ఈసారి ఓటు వేయాలని కోరారు. దోచుకునే వారు ఎవరు? పనిచేసే వారు ఎవరు? అని నిర్ణయించుకోవాలని కోరారు. ప్రొద్దుటూరు అభ్యర్థి అడ్డొస్తే ఎవరిన్కైనా గొడ్డలితో నరుకు తాడట. మళ్లీ మళ్లీ ఇలాంటి నేరస్థులను చట్టసభలకు పంపుదామా అని ప్రశ్నించారు.


# నేనూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ బాధితుడినే...

- రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పి.వి.రమేష్


**అమరావతి, మహానాడు:**

తాను ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు ప్రత్యక్ష బాధితుడినని రిట్కెర్డ్ ఐఏఎస్ అధికారి పి.వి.రమేష్ ట్విట్టర్ వేదికగా ట్వీట్ చేశారు. కృష్ణా జిల్లా విన్నకోటలో పట్టా భూముల మ్యూటేషన్‌కు ఇబ్బందిపడినట్లు వెల్లడిర చారు. చనిపోయిన నా తల్లిదండ్రుల పట్టా భూముల మ్యూటేషన్‌కు రెవెన్యూ అధికారులు నిరాకరించారు. తహసీల్దార్ నా దరఖాస్తును తిరస్కరించారు. పోస్టు ద్వారా ఆర్డీవో పంపిన పత్రాలను తెరవకుండానే తిరిగి చ్చేశారు. నా తల్లిదండ్రుల భూములపై నాకు హక్కు లేకుండా చేస్తున్నారు. ఐఏఎస్ అధికారిగా 36 ఏళ్లు ఏపీకి సేవలందించిన నాకే ఇలాంటి పరిస్థితి ఉంటే ఇక సామాన్య రైతుల దుస్థితిని ఊహించలేమంటూ ఆయన ట్వీట్‌లో వెల్లడిరచారు.

**ఇక సామాన్యుడి సంగతేంటి?**
**టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ట్వీట్**



అమరావతి: ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై రిట్కెర్డ్ ఐఏఎస్ అధికారి పి.వి.రమేష్ చేసిన ట్వీట్‌ను టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రీ ట్వీట్ చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌కు తానే ప్రత్యక్ష బాధితుడినంటూ రమేష్ చేసిన ట్వీట్‌ను వివరించారు. జగన్ సీఎంఓలో పనిచేసిన ఐఏఎస్ అధికారి పరిస్థితే ఇలా ఉంటే..ఇక సామా న్యుడి పరిస్థితి ఊహించండి అంటూ రమేష్ చేసిన ట్వీట్‌ను షేర్ చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమల్లోకి వస్తే మీ భూమి, మీ ఇల్లు, మీ స్థలం, మీ పొలం మీది కాదని స్పష్టం చేశారు.


N Chandrababu Naidu
@ncbn

జగన్ సీఎంఓలో పని చేసిన ఐఏఎస్ అధికారి పరిస్థితే ఇదైతే ఇక సామాన్యుడి పరిస్థితి ఊహించండి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమల్లోకి వస్తే మీ భూమి, మీ ఇల్లు, మీ స్థలం, మీ పొలం మీది కాదు!
#JaganLandGrabbingAct

Translate post

Dr PV Ramesh
@RameshPV2010

నేను #AndhraPradesh #LandTitlingAct ప్రత్యక్ష బాధితుడిని. కృష్ణా జిల్లా విన్నకోట గ్రామంలో చనిపోయిన నా తల్లిదండ్రుల పట్టా భూములను మ్యుటేషన్ చేసేందుకు రెవెన్యూ అధికారులు నిరాకరించారు. తహశీల్దార్ నా దరఖాస్తును తిరస్కరించారు. ఆర్డీఓ పోస్ట్ ద్వారా పంపిన పత్రాలను తెరవకుండానే తిరిగి ఇచ్చేశారు. నా తల్లిదండ్రుల భూములపై నాకు హక్కు లేకుండా చేస్తున్నారు. IAS అధికారిగా 36 ఏళ్ల పాటు ఆంధ్రప్రదేశ్‌కు సేవలందించిన ఓ అధికారి పరిస్థితి ఇలా ఉంటే, సామాన్య రైతుల దుస్థితిని ఊహించలేం.

## దేశంలో అమృత ఘడియలు సాగుతుంటే...

# వైసీపీ పాలనలో రాష్ట్రంలో విష ఘడియలు

- ఎటు చూసినా దోపిడీలు, కుంభకోణాలు
- నరేంద్ర మోదీ ముందుండి నడిపితేనే ఈ దోపిడీలు ఆగుతాయి
- వికసిత్ భారత్ కలలో ఐదు కోట్ల ఆంధ్రులు భాగస్వాములవుతాం
- రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వస్తుంది
- వైసీపీ అవినీతి కోటల్ని బద్దలు కొడుతుంది
- రాజమండ్రి ఎన్డీఏ కూటమి ఎన్నికల ప్రచార సభలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్



**రాజమండ్రి,మహానాడు:**

'ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత దేశం మొత్తం అమృత ఘడియలు కొనసాగుతుంటే ఆంధ్ర ప్రదేశ్‌లో వైసీపీ పాలనలో విష ఘడియలు సాగుతున్నాయి. రాష్ట్రంలో ఎటు చూసినా ఇసుక, మట్టి దోపిడీ, స్కాములే కనిపిస్తున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూటమిని ముందుండి నడిపిస్తే తప్ప ఈ దోపిడీలు ఆగవు. వికసిత్ భారత్ కలలో ఐదు కోట్ల మంది ఆంధ్రులు నిస్వార్థంగా మీ వెంట నడుస్తామని చెప్పిన వెంటనే ఆశీస్సులు అందచేసిన మోదీ గారికి యావత్ ఆంధ్ర ప్రజానీకం తరఫున నమస్కారాలు. రాష్ట్రంలో విష ఘడియల్ని అమృత ఘడియల వైపు తీసుకు వెళ్ళేందుకు సంసిద్ధులయ్యారు' అని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తెలియచేసారు. సోమవారం మధ్యాహ్నం రాజమండ్రిలో నిర్వహించిన ఎన్డీఏ కూటమి బహిరంగ సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారితో కలసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. "భారత దేశ సమాజానికి అభివృద్ధితో పాటు గుండె ధైర్యం ప్రధాన మంత్రి మోదీ. శత్రు దేశాల మీద పోరాడగలిగే శక్తి, ముందు కొస్తుంటే నిలువరించే శక్తి ఇచ్చారు. కశ్మీర్ భారత దేశంలో అంతర్భాగం అంటూ ఆర్టికల్ 370ని రద్దు చేసిన బలమైన నాయకులు. దశాబ్ద కాలంలో దేశం వైపు ఒక్క ఉగ్రవాది కన్నెత్తి చూడాలంటే భయపడే పరిస్థితి తీసుకువచ్చారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు యావత్ భారత దేశాన్ని ప్రపంచ చిత్రపటంలో సగర్వంగా నిలబెట్టిన వ్యక్తి మోదీ . గుంటూరు శేషేంద్ర కవిత చదువుంటే నాకు మోదీ గుర్తుకు వస్తారు. మోదీ గొంతెత్తితే ప్రతి భారతీయుడి వెన్ను కదులుతుంది.

**కేంద్ర పథకాలకు రాష్ట్ర పథకాలుగా ప్రచారం**

సంక్షేమ, అభివృద్ధి, ప్రతి ఒక్కరికి ఉపాధి, పరిశ్రమలు, సాగునీరు, తాగునీరు దేశ ప్రజలకు కేంద్రం సగర్వంగా అందిస్తోంది. ఓ వైపు మోదీ అన్నీ ఇస్తుంటే ప్రధాన మంత్రి చేస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం వైసీపీ పథకాలుగా ప్రచారం చేసుకుంటోంది. ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకాన్ని వైఎస్సార్ బీమా పథకంగా మార్చి ప్రీమియం చెల్లించకుండా రైతుల్ని ముంచారు. నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వలేదు. కిసాన్ సమ్మాన్ నిధి నుంచి కేంద్రం నిధులు విడుదల చేసినా రైతుల్ని నష్టపరిచారు. ప్రధాన మంత్రి కేంద్రం నుంచి చిన్న బిడ్డలకు మధ్యాహ్నం ఉచిత భోజనం ఇస్తుంటే దాన్ని వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కింద మార్చుకున్నారు. మిషన్ వాత్సాలయ, శక్తి పథకాలను జగనన్న గోరుముద్ద, జగనన్న పాలు అంటూ రాష్ట్ర పథకాలుగా మార్చుకున్నారు. జగన్ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులను ఇళ్లకు మళ్లించడంతోపాటు పేదల గృహ నిర్మాణానికి కేంద్రం ఇస్తున్న రూ. లక్షా 80 వేలతో ఇళ్లు కట్టించి జగనన్న కాలనీలుగా పేరు పెట్టుకున్నారు. మోదీ నాయకత్వంలో దేశ వ్యాప్తంగా రోజుకి 38 కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మితం అవుతున్నాయి. రాష్ట్రంలో లక్షలాది మంది యువత ఉన్నారు. అణువణువునా దేశ భక్తిని నింపుకున్న జాతి మనది. మాలో ప్రతి ఒక్కరిలో జాతీయోధ్యమ స్ఫూర్తి ఉంది. టీడీపీ, జనసేన కూటమి మీతో కలసి వికసిత్ భారత్ వైపు అడుగులు వేసేందుకు సిద్ధంగా ఉన్నాయి.

**ఎక్కడెక్కడి కళాకారుల్ని.. శాస్త్రవేత్తలు.. సమాజ సేవకుల్ని గుర్తించారు**

భారత దేశంలో పద్మ అవార్డులను కూడా రాజకీయం చేసేవారు. మోదీ ఎవరూ గుర్తించని గొప్ప వ్యక్తులను పరిచయం చేశారు. విమాన ప్రమాదంలో కుటుంబాన్ని కోల్పోయి స్వదేశంలో సేవలు అందిస్తున్న డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్ గారిని గుర్తించారు. 500 ఏళ్ల చరిత్ర కలిగిన ఏటికొప్పాక బొమ్మల కళని ముందుకు తీసుకువెళ్తున్న సీవీ రాజు గారిని గుర్తించారు. ఈశాన్య రాష్ట్రాల్లో ఉన్న 33 ఆర్కిడ్స్ జాతులను ప్రపంచానికి తెలియచేసిన శాస్త్రవేత్త అబ్బారెడ్డి నాగేశ్వరరావు గారికి పద్మ ఇచ్చారు. హరికథ కళాకారులు సచ్చిదానంద శాస్త్రిని, తొలుబొమ్మలాట కళాకారులు దళువాయి చలపతి రావుని మోదీ గుర్తించారు. పోలియో వ్యాధిగ్రస్తులకు 10 లక్షలకు పైగా ఆపరేషన్లు చేసిన డాక్టర్ సుంకర వెంకట ఆదినారాయణ గారిని, స్థపతి వేలు ఆనందాచారి, కిన్నెర మొగిలయ్య లాంటి ఎక్కడెక్కడో ఉన్న కళాకారులను, వైద్యులను గుర్తించి దక్షిణ భారత దేశానికి 135 పద్మ అవార్డులు ఇచ్చిన నాయకులు మోదీ .

**మేమంతా మీ వెన్నంటే ఉంటాం**

మోదీ రాక ముందు దేశం మొత్తం మీద 100 స్టార్టప్ లు ఉంటే, పదేళ్లలో లక్షా 17 వేల స్టార్టప్ లు మొదలయ్యాయి. అందరి సహకారంతో అందర్నీ కలుపుకుని ముందుకు వెళ్తున్న మోదీ నాయకత్వం దేశంలో ఉంటే, ఐదు కోట్ల ఆంధ్రుల్ని హింసిస్తున్న జగన్ నాయకత్వాన్ని రాష్ట్రం నుంచి పారదోలేందుకు మీ ఆశీస్సులు కావాలి అని అడిగిన వెంటనే అంగీకరించినందుకు మరోసారి ధన్యవాదాలు. 400 పార్లమెంటు స్థానాలు సాధించాలన్నది ప్రధాన మంత్రి మోదీ కల. 100 మందిని ఇస్తే దేశాన్ని మార్చేస్తాను అన్న స్వామి వివేకానంద స్ఫూర్తితో దేశం కోసం ఎవరో ఒకరు వస్తారని కలలు కనే వాడిని. ఇన్నాళ్లకు మోదీ వచ్చారు. ఒక్కరుగా వచ్చి భారత దేశపు శక్తిని ప్రపంచ చరిత్ర పుటల్లోకి తీసుకువచ్చారు. ప్రపంచంలో 10 వ ఆర్థిక శక్తిగా ఉన్న దేశాన్ని 5వ స్థానానికి తీసుకువచ్చారు. ముచ్చటగా మూడో సారి ప్రధాని కాబోతున్న



మోదీ దేశాన్ని మూడో ఆర్థిక శక్తిగా మార్చబోతున్నారు. భారత దేశాన్ని సూపర్ పవర్ గా, ప్రపంచంలోనే నంబర్ వన్ దేశంగా చేయడానికి మేమంతా ఆయన వెన్నంటి నడుస్తాం. కూటమి ప్రభుత్వం వస్తుంది. వైసీపీ అవినీతి కోటల్ని బద్దలు కొడుతుంది. కూటమి ప్రభుత్వాన్ని స్థాపిస్తున్నాం" అన్నారు.

**వికసిత్ భారత్ మోదీ కల.. వికసిత్ ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు , పవన్ కళ్యాణ్ కల : నారా లోకేష్**

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మాట్లాడుతూ.. "దేశానికి మోదీ అవసరం ఉంది. దేశం దశా దిశ మార్చిన పదం నమో నమో నమో. తెలుగు జాతి పౌరుషాన్ని ఎన్టీఆర్ ప్రపంచానికి చాటితే, భారత దేశ పౌరుషాన్ని ప్రపంచానికి పరిచయం వ్యక్తి మోదీ . మోదీ అంటే ప్రైడ్ ఆఫ్ ఇండియా, మేకర్ ఆఫ్ మోడ్రన్ ఇండియా. దేశానికి ఏం కావాలో మోదీ గారికి తెలుసు. పేదరికం లేని భారతదేశం మోదీ కల. సంక్షేమం అమలు చేస్తూ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా పేదరికం లేని భారత దేశాన్ని తీర్చిదిద్దుతున్నారు. వికసిత్ భారత్ మోదీ కల.. వికసిత్ ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ గార్ల కల. విభజన అనంతరం



లోటు బడ్జెట్ అధిగమించి రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి చేపట్టాం. అమరావతి నిర్మాణం చేపట్టాం. ఒకే రాజధాని... అభివృద్ధి వికేంద్రీకరణ లక్ష్యంగా అడుగులు వేశాం. మోదీ సహకారంతో కేంద్ర ప్రభుత్వ సంస్థలు తీసుకువచ్చాం. 2019 ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ నినాదంతో ప్రజలు మోసపోయారు. ప్రపంచం మొత్తం దేశం వైపు చూస్తుంటే., మన ముఖ్యమంత్రి సౌతాఫ్రికాను ఆదర్శంగా తీసుకున్నారు. కూర్చున్న కొమ్మని నరుక్కున్నారు.

వైసీపీ పాలనలో మొదటి బాధితులు యువత. రాష్ట్రం నుంచి పరిశ్రమల్ని తరిమేశారు. కేంద్రం రైల్వే జోన్ ప్రకటిస్తే అవసరం అయిన భూమి ఇవ్వలేదు. మంగళగిరి ఎయిమ్స్ కి నీరు కూడా ఇవ్వలేదు. మోసానికి ఫ్యాంటు, షర్టు వేస్తే ముఖ్యమంత్రిలా ఉంటుంది. ప్రజలని రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రజాగళం ఏర్పడింది. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు మొదటి అడుగు వేసిన నాయకుడు పవనన్న, ప్రజల తరఫున ప్రశ్నిస్తోంది, పోరాడుతుంది మన పవనన్న. మోదీ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి అనే జోడెద్దుల బండిని ముందుకు తీసుకువెళ్తాం" అన్నారు.

**ప్రజా కంటకుల్ని గద్దె దించేందుకే కూటమి : మతి దగ్గుబాటి పురంధేశ్వరి**

బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు మతి దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ.. "దుష్ట పాలన అంతానికి, ప్రజా కంటకుల్ని గద్దె దించడానికి నడుబిగించి బీజేపీ, జనసేన, టీడీపీలు కలసి ముందుకు వచ్చాయి. ఈ కలయికలో మోదీ స్ఫూర్తి, చంద్రబాబు యుక్తి, పవన్ కళ్యాణ్ శక్తి ఉన్నాయి. గత ఐదేళ్లలో వైసీపీ పేదల నడ్డి విరిచింది. ఏ వర్గానికి న్యాయం చేయని పాలనని రాష్ట్రంలో చూశాం. ఆ దుష్టపాలనను అంతం చేయడానికే మూడు పార్టీలు ఒకే ఆలోచనా విధానంతో ముందుకు వచ్చాయి. ప్రజల ఇబ్బందులు, కడగండ్లు దూరం చేసేందుకు, సుపరిపాలన అందించేందుకు ఈ కలయిక దోహదపడుతుంది. రాష్ట్రంలో అవినీతి రహిత పాలన చూడాలంటే ఎన్డీఏ కూటమిని గెలిపించాలి" అన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బీజేపీల నుంచి పోటీ చేస్తున్న కూటమి అసెంబ్లీ, లోక్ సభ అభ్యర్థులు, మూడు పార్టీల నేతలు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
6
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 07, మే 2024




## రాష్ట్రాన్ని కాపాడుకునే ఆక్సిజన్
# ఎన్డీఏ కూటమి

- డబుల్ ఇంజిన్ సర్కారుతో.. రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తాం
- 2047 నాటికి వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రప్రదేశ్ మన లక్ష్యం
- మన తాతలు, తండ్రులు ఇచ్చిన ఆస్తి పత్రాలపై జగన్ బొమ్మేంటి?
- ప్రతిసారీ ఒక డ్రామాతో వచ్చి ప్రజల్ని దగా చేస్తున్నాడు
- మొన్న తండ్రి మరణం, నిన్న బాబాయి బాత్రూం మర్డర్, ఇప్పుడు గులకరాయి
- రాష్ట్ర భవిష్యత్తుకు ప్రధాని నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు
- మోదీ నాయకత్వంలో దేశం, ఆంధ్రప్రదేశ్ ముందుకు వెళ్లబోతోంది
- సంపద సృష్టించడం, దాన్ని ప్రజలకు పంచడమే మా ధ్యేయం
- పేదరికం లేని దేశం, పేదరికం లేని రాష్ట్రం కోసం పని చేస్తున్నాం
- కష్టపడే ప్రతి కార్యకర్తనూ ఆదుకునే బాధ్యత కూటమి తీసుకుంటుంది
- దగా చేసిన జగన్ రెడ్డిని రాష్ట్రం నుండి తరిమికొట్టాల్సిందే
- అనకాపల్లి ప్రజాగళం సభలో నారా చంద్రబాబు నాయుడు

**అనకాపల్లి :**
రాష్ట్ర భవిష్యత్తుకు ప్రధాని నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. ఇది చూశాక తాడేపల్లి ప్యాలెస్‌లో ఎన్ని టీవీలు పగిలాయో. కళకళలాడుతున్న మన సభలు చూసి జగన్ రెడ్డికి పిచ్చి పెరిగిపోయి ఉంటుంది. మూడు పార్టీలు ఎందుకు కలిశాయో అమిత్ షా, నరేంద్ర మోదీ స్పష్టంగా చెప్పారు. సైకో పోవాలి.. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలవాలనే లక్ష్యంతో ఏ త్యాగానికైనా సిద్ధమని పవన్ కల్యాణ్ ప్రతిపాదించారు. అలాంటి పవన్ కల్యాణ్ విశాఖకు వస్తే ఆటంకాలు సృష్టించి, అడ్డుకుని, విశాఖలో అడుగు పెట్టనీయలేదు. విశాఖ ఏమైనా జగన్ రెడ్డి తాత జాగీరా? ఎన్నో అవమానాలు, అవహేళనలు ఎంతగానో భరించారు. అయినా తట్టుకుని నిలబడ్డారు. సినిమాల్లోనే కాదు.. ప్రజా జీవితంలోనూ హీరోగా నిలిచారు.

డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తాం. అధికార మదంతో విర్రవీగిన ఈ సైకోని రాష్ట్రం నుండి తరిమికొడదాం. నరేంద్ర మోదీ పదేళ్ల ప్రధానిగా ఉండి ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందించారు. గెలిచాక మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపేందుకు సంకల్పం చేశారు. 2047 నాటికి వికసిత్ భారత్ అనే విజన్ రూపొందించుకున్నారు. అదే సమయంలో మన రాష్ట్రం కోసం కూడా విజన్ రూపొందించాం. వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ అనేది నా కల.

నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ముందుకు పోవాలి. ప్రపంచంలో భారతీయులు నెంబర్ వన్ కావాలి. భారత దేశంలో ఏపీ ప్రజలు నెంబర్ వన్ కావాలనేది నా విజన్. పేదరికం లేని దేశం, పేదరికం లేని రాష్ట్రం మా కల. అందుకే ఈ కూటమి. కేంద్రంలో మోడీ గ్యారెంటీ, ఏపీలో సూపర్ సిక్స్ ఉన్నాయి. తాజాగా మనం విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో చూసి ఈ సైకోకి మతిపోయింది. 25 పార్లమెంట్లు మనమే గెలుస్తున్నాం. 160కి పైగా అసెంబ్లీ సీట్లు మనం గెలుస్తున్నాం. సైకోని ఇంటికి పంపిస్తున్నాం.



2019కి ముందు జగన్ రెడ్డి పాదయాత్రలో నెత్తిన చెయ్యి పెట్టి, బుగ్గలు నిమరి, ముద్దులు పెట్టాడు. అధికారంలోకి వచ్చాక బాదుడే బాదుడు. గుద్దుడే గుద్దుడు. శుక్రవారం సాయంత్రానికి జేసీబీ తెచ్చి ఎవరో ఒకరి ఇళ్లు కూల్చారు. పోలీసుల్ని గోడలు దూకించి అరెస్టులు చేయించాడు. మా కలయిక గూండాగిరిని అణచివేయడానికి, అమరావతి నిర్మాణం చేయడానికి, పోలవరం పూర్తి చేయడానికి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి చేయడానికి ,అవినీతి ప్రభుత్వాన్ని అంతం చేయడానికి, తెలుగు భాషను, దేవాలయాలను కాపాడడం కోసమే మా కూటమి ఏర్పడింది.

జగన్ రెడ్డి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి ప్రజల ఆస్తులు కొట్టేయడానికి ప్రయత్నిస్తున్నాడు. ప్రజలకు తాతలు, తండ్రుల నుండి వచ్చిన ఆస్తులపై నీ ఫోటోలేంటి? నా భూమి పత్రాలపై ఈ సైకో ఫోటో పెట్టుకోవాలా? పోస్టల్ బ్యాలెట్లలో ఉద్యోగులు జగన్ రెడ్డికి దుమ్ము దులిపేశారు. అవినీతితో సంపాదించిన సొమ్ముతో ఓట్లు కొనాలని ప్రయత్నించిన వారికి ఉద్యోగులు చుక్కలు చూపించారు. ఈ సైకో జగన్ పని అయిపోయింది. ఎన్డీఏ అధికారంలోకి రాబోతోంది. అమరావతి, పోలవరం పూర్తి చేస్తాం. ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు పెంచుతాం. ప్రతి ఒక్క ఎన్డీఏ నాయకుడు మోదీ గ్యారెంటీ, కూటమి హామీలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

2019కి ముందు తన తండ్రిని, చిన్నాన్నను ఎవరో చంపేశారు అంటూ మాపై నిందేలశారు. అధికారంలోకి వచ్చాక నిందలేసిన వారికే పదవులిచ్చాడు. నిందితులకు కొమ్ము కాస్తున్నాడు. హూ కిల్డ్ బాబాయ్ అనేది ప్రజలందరికీ అర్థమైంది. ఈ జగ్గా బాయ్ కి అర్థం కావడం లేదు. గతంలో బాబాయిని గొడ్డలితో చంపాడు. మరోసారి గెలిస్తే.. ప్రతి ఇంటికీ గొడ్డలి తీసుకొస్తాడు.

నాకు విశాఖ నగరమంటే ఎంతో ఇష్టం. ఎంతో ప్రశాంతంగా, సంతోషంగా ఉండే జిల్లా ఇది. హుదూద్ వస్తే పది రోజుల పాటు ఇక్కడే బస్సులో కూర్చుని పనులన్నీ చక్కదిద్దాను. విశాఖను కోలుకున్న తర్వాతే బయల్దేరాను. ఆ కృతజ్ఞత మొన్నటి ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. మంచి చేసిన వారిని మరచిపోని ప్రజలున్నారు. హుదూద్ సమయంలోనే దీపావళి వచ్చింది. చెట్లు ఎండిపోయాయి. దీపావళి చేసుకోవద్దు, ప్రమాదం నివారించుకుందామని చెబితే మాటపై నిలబడ్డారు. అలాంటి విశాఖను జగన్ రెడ్డి భ్రష్టు పట్టించాడు. రెండేళ్లలో భోగాపురం విమానాశ్రయం పూర్తి చేసేలా మేము పనులు చేపట్టాం. జగన్ రెడ్డి వచ్చి మళ్లీ శంకుస్థాపన చేశాడు తప్ప ఐదేళ్లలోపనులు పూర్తి చేయలేదు.

నరేంద్ర మోదీ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ బాటలో రాష్ట్రాన్ని పురోభివృద్ధిలో నడిపిస్తాం. ప్రపంచం మొత్తంలో తెలుగువారు ఐటీలో దూసుకుపోవడానికి నా వంతు బాధ్యతగా నిలిచాను. ఇప్పుడు కూడా అదే విధంగా సంపద సృష్టించి, దాన్ని పేదలకు పంచిపెడతాను. ఆడ బిడ్డ నిధితో ప్రతి ఒక్కరికీ రూ.1500 చొప్పున అందిస్తాం. పిల్లలు మన ఆస్తి. వారికి అండగా నిలవడమే లక్ష్యంగా తల్లికి వందనంతో ప్రతి విద్యార్థికీ రూ.15 వేలు ఇస్తాం.

మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తాను. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తాను. మహిళల్ని ఆర్థికంగా స్థిరపడేలా చేయాలనే లక్ష్యం నిర్దేశించుకున్నట్లు నరేంద్ర మోదీ పేర్కొన్నారు. చట్ట సభల్లో మహిళలకు 33శాతం కల్పిస్తామని తెలిపారు. గతంలో డ్వాక్రాతో ఆర్థికంగా పొదుపు ఉద్యమం నేర్పించాం. రాష్ట్రంలోని డ్వాక్రా మహిళల సత్తా చూస్తే గర్వంగా ఉంటుంది. కాలేజీ సీట్లు, ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత తెలుగుదేశానిది.

యువతకు ఉద్యోగాలు పేరుతో జగన్ రెడ్డి దగా చేశాడు. జాబ్ క్యాలెండర్ అని చెవిలో పువ్వు పెట్టాడు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తా. అంత వరకు 3 వేల నిరుద్యోగ భృతి కల్పిస్తాను. తొలి సంతకం మెగా డీఎస్సీపైనే పెడతాను. పెట్టుబడులు తెచ్చి, పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పిస్తాను. కూటమితో అడుగేయండి. ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు శ్రమించండి. రైతులకు ఏటా రూ.20 వేలు ఆర్థిక సాయం అందిస్తాం. రెండు ఎన్నికల మేనిఫెస్టోలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతాం.

ఉత్తరాంధ్ర అంటే బీసీలకు కంచుకోట. తెలుగుదేశం పార్టీకి పుట్టినిల్లు. ఉత్తరాంధ్రను కూటమి క్లీన్ స్వీప్ చేయడం తథ్యం. ఉత్తరాంధ్ర ద్రోహులు ఈ జగన్ రెడ్డి. గతంలో ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.2500 కోట్లు ఖర్చు చేస్తే.. జగన్ రెడ్డి ఖర్చు చేసింది రూ.500 కోట్లు మాత్రమే. మనం అధికారంలో ఉండి ఉంటే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పోలవరం, నదుల అనుసంధానం పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరిచ్చే అవకాశం ఉండేది.మొన్నటి వరకు విజయసాయిరెడ్డి, ఇప్పుడు సుబ్బారెడ్డి ఉత్తరాంధ్రపై పెత్తనం చేస్తున్నాడు. కానీ మేము ఎర్రన్నాయుడు, బండారు సత్యన్నారాయణ మూర్తి, అయ్యన్న పాత్రుడు, గంటా లాంటి వారిని ప్రోత్సహించాం. కావలి ప్రతిభా భారతిని ఏకంగా స్పీకర్ గా చేసుకున్నాం. జగన్ రెడ్డికి ఉత్తరాంధ్ర భూములపైనే ప్రేమ తప్ప.. ఉత్తరాంధ్రపై ఏమాత్రం కూడా లేదు.

రూ.200 పెన్షన్ రూ.2000 చేశాం. కానీ, ఈ సైకో అంటున్నాడు రూ.1000 నుండి రూ.3000 చేశాడని. సిగ్గుండాలి అలా చెప్పుకోడానికి. ఈ రోజు హామీ ఇస్తున్నా.. ప్రతి పెన్షన్ దారుడికీ అధికారంలోకి రాగానే రూ.4000 పెన్షన్ ఏప్రిల్ నెల నుండే అమలు చేస్తాను. ఎప్పుడో ఐదేళ్ల తర్వాత రూ.250 పెంచుతానంటున్నాడు. ఇలాంటి పేదల ద్రోహిని క్షమిస్తామా?

రేపు జరిగే ఎన్నికలు ధర్మానికి అధర్మానికి మధ్య జరుగుతున్న పోరాటం. ప్రజాస్వామ్యానికి, నియంతృత్వానికి మధ్య పోరాటం, విధ్వంసానికి అభివృద్ధికి మధ్య పోరాటం. కల్లోల ఆంధ్ర ప్రదేశ్‌కి కలల ఆంధ్రప్రదేశ్‌కి మధ్య పోరాటం. ఉత్తరాంధ్ర అభివృద్ధి, ప్రగతి కూటమితోనే సాధ్యం. హలో ఏపీ.. వైసీపీ అని ప్రజలు ఫిక్స్ అయిపోయారు.

అనకాపల్లి ఎంపీగా సి.ఎం.రమేష్‌ను గెలిపించుకుందాం. నాలెడ్జి ఉంది, పరిచయాలున్నాయి. ఇలాంటి వారు ఢిల్లీలో ఉంటే సమస్యలు పరిష్కరిస్తారు. పెట్టుబడులు తెస్తారు. కేంద్రం నుండి నిధులూ తెస్తారు. సి.ఎం.రమేష్ గెలుపుపై ఎలాంటి అనుమానాలు లేవు. మెజార్టీ ఎంతో తేల్చాల్సిన సమయం వచ్చింది. అరకు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న వంగా గీతను గెలిపించుకుందాం. అరకు కాఫీ బ్రాండ్‌ని ప్రపంచ వ్యాప్తం చేద్దాం. విశాఖపట్నం ఎంపీగా ఎం.శ్రీభరత్‌ని గెలిపించుకుందాం. ఇతను కూడా జగన్ రెడ్డి అరాచకానికి బాధితుడే.

శుక్రవారం శుక్రవారం వచ్చి యూనివర్శిటీ గోడలు కూల్చారు. ఎవరేం చేసినా వెనక్కి తగ్గనని ముందుకు వెళ్లారు. అటానమస్ యూనివర్శిటీ అయిన గీతంపై నిందలేసి, కూల్చేయాలని ప్రయత్నించడానికి సిగ్గుండాలి. ఇలాంటి అభ్యర్థుల్ని గెలిపించుకున్నపుడే మనకు కావాల్సిన పనులు జరుగుతాయి. సాధారణ కార్యకర్తగా ఉన్న వ్యక్తిని విజయనగరం ఎంపీ అభ్యర్థిగా కలిశెట్టి అప్పలనాయుడిని నిలబెట్టాం. గెలిపించాల్సింది మీరే. ఎచ్చెర్ల బీజేపీ అభ్యర్థిగా ఈశ్వర రావును గెలిపించుకుందాం. మన గంటా శ్రీనివాసరావు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇతని గెలుపు ఫిక్స్. మెజార్టీ ఎంతనేదే మా ఆలోచన.

పెందుర్తి నుండి జనసేన అభ్యర్థిగా పంచకర్ల రమేష్, యలమంచిలి నియోజకవర్గం నుండి జనసేన అభ్యర్థి విజయ్ కుమార్, విశాఖ ఉత్తర నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థిగా విష్ణుకుమార్ రాజును గెలిపించుకోవాలి. ప్రజా సమస్యల కోసం మిత్రపక్షంలోనూ ప్రతిపక్షంలా నిలిచి పోరాడిన ప్రజా నాయకుడిని గెలిపించుకోవాలి. నిఖార్సైన నాయకుడు, పార్టీ ఆవిర్భావం నుండి జెండా మార్చకుండా పార్టీ కోసం సైనికుడిలా పని చేస్తూ, అరుదైన నాయకుడిలా గుర్తింపు తెచ్చుకున్న మన అయ్యన్న పాత్రుడి గెలుపు ఎలా ఉండాలో మీరే నిర్ణయించుకోవాలి. ఎన్నో కేసులు, వేధింపులు అయినా తగ్గేదే లే అంటూ పోరాడారు.

42 సంవత్సరాలుగా చూస్తున్నా.. న్యాయం, ధర్మం కోసం అయ్యన్న ప్రజా జీవితం ప్రజలకే అంకితం. ఇలాంటి నాయకుడిని గెలిపిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించండి. మాడుగుల నుండి బండారు సత్యనారాయణ బరిలో నిలుస్తున్నారు. పొత్తులో సీటు పోయినా.. ఆయన నిస్వార్థ సేవల్ని గౌరవించుకోవడమే లక్ష్యంగా సీటిచ్చాం. ఎన్నో తప్పుడు కేసులు, ఎంతో వేధింపులు అయినా ఎక్కడా తొణకలేదు. బెణకని నాయకుడు మన బండారు సత్యన్నారాయణను గెలిపించాల్సిందిగా కోరుతున్నాను. ఛోడవరం నుండి కె.ఎస్.ఎన్.ఎస్ రాజును అఖండ మెజార్టీతో గెలిపించుకుందాం.

టీడీపీ ఫైర్ బ్రాండ్, రాజీలేని పోరాట యోధురాలు వంగలపూడి అనిత పాయకరావుపేట నుండి గెలిపించుకోవాలి. సీనియర్ నాయకుడు, జనసేన నాయకుడు కొణతాల రామకృష్ణ అనకాపల్లి నుండి గెలిపించుకుందాం. విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థిగా గణబాబును గెలిపించి హ్యాట్రిక్ కొట్టాలి. విశాఖ తూర్పు నుండి పోటీ చేస్తున్న ప్రజా సేవకుడు, ప్రజల మనిషి వెలగపూడి రామకృష్ణ బాబును మరోసారి గెలిపించుకుందాం. కూటమిలో భాగంగా కొంత మంది సీనియర్ నాయకులకు సీట్లు రాలేదు. అయినా అందరూ ఏకమై పని చేయాలి.

---

## గత ఐదేళ్లు బీసీలకు పదవులు అలంకారమే..ఒరిగింది శూన్యం

- నిధులు లేవు, నమ్ముకున్నోళ్లకు చిన్న లోన్ ఇచ్చిన పరిస్థితి లేదు
- బీసీలను ఆర్థికంగా, సామాజికంగా ముందుకు తీసుకెళతాం
- పల్నాడు ప్రజలు కులమతాలను చూడరు.. మంచిచేసే వారితోనే ఉంటారు
- యాదవుల ఆత్మీయ సమావేశంలో శ్రీకృష్ణదేవరాయలు, అరవింద్‌బాబు

**నరసరావుపేట, మహానాడు:**
బీసీ సామాజిక వర్గానికి గడిచిన ఐదేళ్లలో పదవులు అలంకారానికే తప్ప అధికారాలు శూన్యమని నరసరావుపేట టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు లావు శ్రీకృష్ణదేవరాయలు, చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం నరసరావుపేట మండలం రావిపాడు గ్రామంలో యాదవుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. బీసీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసినా నిధులు ఉండవని,, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, వారిని నమ్ముకున్న వారికి కూడా చిన్న లోన్ కూడా ఇచ్చే పరిస్థితి లేదన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని, వారి సంక్షేమానికి కృషిచేసిందని పేర్కొన్నారు. బీసీ కార్పొరేషన్లకు పూర్వ వైభవం తీసుకొస్తామని, నిధులు కేటాయించి వారికి సముచిత గౌరవం కల్పిస్తామని తెలిపారు. బీసీ డిక్లరేషన్, రక్షణ చట్టంతో వారికి కవచం లా పనిచేస్తామని భరోసా ఇచ్చారు. పల్నాడులో బీసీలపై దాడులు జరిగాయని, చంద్రయ్యను అమానుషంగా హత్య చేసిన ఘటనలు చూశామని.. ఇలాంటి పరిస్థితులను మార్చి ప్రశాంతమైన వాతావరణాన్ని తీసుకొస్తామని తెలిపారు. బీసీలకు వచ్చే ఐదేళ్లలో పార్లమెంట్ వ్యాప్తంగా 50





కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన బీసీ సామాజికవర్గ ప్రజలకు రెండు సెంట్ల ఇళ్ల స్థలం, ఇంటి నిర్మాణ బాధ్యతను టీడీపీ తీసుకోబోతున్నట్లు చెప్పారు. పల్నాడు ప్రజలు కుల, మత, వర్గ భేదాలను చూడరని, ఎవరైతే మంచి చేస్తారో వారి వైపు నిలబడతారని, ఈ విషయాన్ని మేము సంపూర్ణంగా నమ్ముతున్నామని తెలిపారు.

---

### నీ పెళ్లాలు.. మెగా కుటుంబంలో
## ఆడోళ్ల సంగతేంటి?

- ముందు వారికి భరోసా ఇవ్వు
- నా కుమార్తెను బయటకు లాగావు..నాటకాలు ఆపు
- పవన్‌కళ్యాణ్‌కు ముద్రగడ పద్మనాభం కౌంటర్
- నేను చచ్చినా ఇంటికి రావద్దని కుమార్తెకు సూచన

**జగ్గంపేట, మహానాడు:**
పొన్నూరు సభలో పవన్‌కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం కౌంటర్ ఇచ్చారు. జగ్గంపేటలో సోమవారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ నా కూతురిని మీకు అనుకూలంగా మార్చుకున్నారు. కుటుంబాన్ని బయటకు లా. ఆమె నా బిడ్డ కాదు అత్తింటి వారి బిడ్డ. కుటుంబాలను లా కాబట్టి నేను కూడా లాగాల్సి వస్తుంది. మీ ముగ్గురి భార్యలను పరిచయం చేయగలరా అంటూ చురకంటించారు. మీ పెళ్లాల స్థితిగతులు ఏమిటి? మీ ఇంటి వారు పబ్‌లలో దొరికారు.. ఇంకొకరు ఇంట్లో ఉన్నారు. ముందు మీ కుటుంబానికి భరోసా ఇవ్వాలని ఘాటుగా స్పందించారు.



నాటకాలు ఆపాలని హితవు పలికారు. నాకు, నా కుటుంబసభ్యులకు ఏమి జరిగినా తన ఇంటికి తన కుమార్తెను పంపించవద్దంటూ అత్తింటికి విజ్ఞప్తి చేశారు. అమ్మ నువ్వు కూడా వస్తానని అనకు అంటూ కూతురిని కోరారు. ముద్రగడ కూతురుగా పరిచయం చేయకండి... అత్తింటి వారి పేరు వాడాలని హితవుపలికారు.

7

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 07, మే 2024

# దొనకొండను సస్యశ్యామలం చేసే బాధ్యత నాది

◆ దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి



**దర్శి, మహానాడు:**
దొనకొండ మండలం వద్దిపాడు, కలువేపల్లి, సంగాపురం, వీరపల్లి, మంగినపూడి గ్రామాలలో దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి ప్రచారం నిర్వహించారు. దొనకొండ మండలాన్ని కరువు నివారణ ప్రాంతంగా మార్చే బాధ్యతను నేను తీసుకుంటాను. తాగు, సాగునీటి కష్టాలు తీరుస్తానని హామీ ఇచ్చారు. ఇదే విషయంపై చంద్రబాబు దర్శి పర్యటనలో సానుకూలంగా స్పందించిన విషయాన్ని గుర్తు చేశారు. కృష్ణా గోదావరి వృధా జలాలను వాడుకుని వెలుకొండ ప్రాజెక్టును నీటి కుండగా మార్చి దొనకొండ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తానని దర్శి సభలో చంద్రబాబు నాయుడు మాట ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేసి ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడతారన్న నమ్మకం ఉందని తెలిపారు. ఈ ప్రచారంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పొల్గొన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇద్దరూ తోడుదొంగలు

**ముషీరాబాద్, మహానాడు:**
కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇద్దరూ తోడుదొంగలని ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్‌సింగ్ ధామి విమర్శించారు. సికింద్రా బాద్ పార్లమెంటు ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో సోమవారం జరిగిన యువ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కారు కార్ఖానాలోకి పోయింది... చేతి పని అయిపోయింది...కమల వికాసం కొనసాగుతోం దన్నారు. మేం ఉత్తరాఖండ్‌లో 'ల్యాండ్ జిహాద్'పై కఠినంగా చర్యలు తీసుకున్నాం. 5 వేల ఎకరాలకు పైగా స్థలాన్ని బలవంతపు ఆక్రమణ నుంచి కాపాడుకున్నాం. దేశంలో ఉండే ప్రతి ఒక్కరికీ ఒకే చట్టం వర్తించాలి. అందుకే యూసీసీని మేం తీసుకొచ్చాం. ఉమ్మడి పౌరస్మృతిని ఏర్పాటు చేసిన మొదటి రాష్ట్రంగా నిలిచాం. అంబేద్కర్ ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు ఇస్తే.. కాంగ్రెస్ రాజకీయాల కోసం మతపరమైన రిజర్వేషన్లు తీసుకొస్తామంటోందన్నారు. నేను బతికున్నన్ని రోజులు రిజర్వేషన్ల వ్యవస్థను ఎవరూ టచ్ చేయలేరని మోదీ చెప్పారు. అంతకన్నా గ్యారంటీ ఇంకే కావాలి. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇద్దరూ తోడుదొంగలు. కాళేశ్వరం మీద విచారణ జరుగుతోందా? మహిళలకు రూ.2500 ఇస్తా మని కాంగ్రెస్ చెప్పింది..ఇస్తున్నారా? యువతకు నిరుద్యోగ భృతి రూ.4 వేలు ఇచ్చారా? అని ప్రశ్నించారు.

**10న మోదీ పర్యటనకు తరలిరండి: కిషన్‌రండి**

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ 10వ తేదీ మోదీ హైదరాబాద్ వస్తున్నారు. మద్దతు తెలియజేయాలని హైదరా బాద్ యువతను ఆహ్వానిస్తున్నాను. 13న పోలింగ్ ఉంది. ఉదయాన్నే పోలింగ్ బూత్‌కు వెళ్లి మొదటి ఓటు వేయండి. అది జ్ఞాపకంగా మిగులుతుంది. స్నేహితులు, కుటుంబసభ్యులతో కలిసి గ్రూప్‌గా వెళ్లండి. పోయే ముందు ఫొటో తీసుకుని, ఓటు వేసిన తర్వాత ఫొటో తీసుకుని రెండు ఫొటోలు మీ సోషల్ మీడియాలో పోస్టు చేయండి. దేశం కోసం మోదీకి ఓటేస్తున్నామనే



విషయం గుర్తుంచుకోవాలి. మీ బంధువులు, స్నేహితులు వేరో చోట ఉన్నా ఫోన్ చేసి పోలింగ్ కేంద్రాలకు వెళ్లేలా ప్రోత్సహించాలి. మోదీ అనుకూ ఓటర్లంతా ఉదయం 10 గంటల్లోపు ఓటేయాలని కోరారు.

**దేశమంతా యూసీసీ అమలు: లక్ష్మణ్**

ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్ మాట్లాడుతూ యూసీసీని అమలు చేసిన తొలి రాష్ట్రం ఉత్తరాఖండ్ ముఖ్య మంత్రి పుష్కర్ సింగ్ ధామి అని ప్రశంసించారు. దేశమంతా యూసీసీ అమలు కోసం ఎదురు చూస్తోందన్నారు. మూడోసారి మోదీ పీఎం అయ్యాక అమలు చేసి తీరతామని తెలిపారు. పెద్ద సంఖ్యలో ఓటు వేయడం ద్వారా మోదీకి అండగా నిలవాలని కోరారు. అభివృద్ధి సంక్షేమమే మోదీ అజెండా అని వెల్లడిరచారు.

# మన రాజధాని, మన భవిష్యత్ మనమే నిర్మించుకుందాం

◆ సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ

**సత్తెనపల్లి, మహానాడు:**
ముప్పాళ్ల మండలం తురకపాలెం, దమ్మాలపాడు గ్రామాలలో సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కన్నా మాట్లాడుతూ ఒక రాజధాని నిర్మించే సత్తా లేనోడు మూడు రాజధానులు కడతా అని చివరికి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశాడని విమర్శించారు. మన రాజధాని, మన భవిష్యత్ మనమే నిర్మించుకుందామని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం రాగానే 20 లక్షలు ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడమే కూటమి లక్ష్యమన్నారు. ఓటు వేసే ముందు యువత తమకు ఎలాంటి భవిష్యత్ కావాలో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. పేదలు ఎప్పుడూ.. పేదలుగానే ఉండాలని మనస్తత్వం జగన్ రెడ్డిదని, అందుకే తన కోసం ప్యాలెస్‌లు కట్టుకుని పేదల



కోసం మాత్రం ఇరుకిళ్లు ఇస్తాడని అన్నారు. దీన్నే పెత్తందారీ పోకడ అంటారని, మే 13న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గోదావరి నుంచి పైపులైనుతో తాగునీరు ఇస్తాం

◆ దెందులూరు టీడీపీ అభ్యర్థి చింతమనేని ప్రభాకర్

◆ ఎన్నికల ప్రచారానికి ఉప్పొంగిన ప్రజాభిమానం

**దెందులూరు, మహానాడు:**
దెందులూరు మండలం దోసపాడు, కొవ్వలి గ్రామాల్లో సోమవారం టీడీపీ అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏలూరు ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు వారి సమక్షంలో టీడీపీలో చేరారు. చింతమనేని మాట్లాడుతూ ఇంటి స్థలం కోసం ప్రశ్నిస్తే వైసీపీ నాయకులు దెందులూరులో మహిళలపై దాడులు చేస్తున్నారు. ఇక ఈ అరాచక పాలనకు ముగింపు దగ్గరపడిరదన్నారు. గోదావరి నుంచి పైపులైన్ వేసి ట్యాంకు నిర్మిస్తాం...ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తామని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ తీసుకుని గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. బాబు సూపర్ 6 పథకాల గురించి వివరించారు. చంద్రన్న బీమా 10 లక్షలు అమలు చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్క



కుటుంబానికి పెద్ద కొడుకులా అండగా ఉంటానని, ఎంపీ అభ్యర్థి సహకారంతో అన్ని పనులు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడ్చిరోలిలో పేలుడు పదార్థాలు స్వాధీనం



**మహారాష్ట్ర, మహానాడు:**
గడ్చిరోలిలోని టిపగడ్ ప్రాంతంలో సోమవారం భద్రతా దళాలకు అందిన సమాచారం ప్రకారం పేలుడు పదార్థాలు, క్లైమోర్‌మైన్‌ల కోసం వెతకడానికి సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో పేలుడు పదార్థాలు, డిటోనేటర్లతో నిండిన ఆరు ప్రెజర్ కుక్కర్లు, ష్రాప్ నెల్స్‌తో నిండిన మూడు క్లైమోర్ పైపులను కూడా కనుగొన్నారు. వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల దృష్ట్యా అలజడి సృష్టించేందుకు మావోయిస్టులు వాటిని అమర్చి ఉంటారని భావిస్తున్నారు.

# ఓటమి భయంతో వైసీపీ గూండాల దాడులు

◆ ఎన్ని అడ్డంకులు సృష్టించినా గెలిచేది కూటమే

◆ టీడీపీ నాయకులపై దాడి, కారు ధ్వంసం హేయం

◆ సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ



**సత్తెనపల్లి, మహానాడు:**
ఓటమి భయంతోనే వైకాపా గూండా నాయకులు దాడికి దిగుతున్నారని సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ మండిపడ్డారు. కుంకలగుంట తెలుగుదేశం పార్టీ నాయకులపై వైకాపా గుండాల దాడిని ఖండిరచారు. సోమవారం దాడి జరిగిన ప్రదేశాన్ని, ధ్వంసమైన కారును ఆయన పరిశీలించారు. టీడీపీ నాయకులు గ్రామం నుంచి నరసరావుపేటకు కారులో వస్తుండగా దారి కాచి వెంటాడి గాయపరిచి కారును ధ్వంసం చేయడం హేయమన్నారు. పోలీసుస్టేషన్ ఆవరణలోనే ప్రజలకు రక్షణ లేదని ధ్వజమెత్తారు. ఎవరైతే దాడులకు పాల్పడుతున్నారో రానున్న రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. గాయపడిన నాయకులు, కార్యకర్తలకు పార్టీ, తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# రేపిస్టు ప్రజ్వల్ రేవణ్ణకు మోదీ ప్రచారం

◆ మహిళలను అగౌరవపరిచి ఇప్పుడు బేటీ పడావో అంటున్నారు

◆ రేవంత్‌పై ఢిల్లీ పోలీసులు పెట్టినద కేసులు వెనక్కు తీసుకోవాలి

◆ లేకుంటే తెలంగాణ తడాఖా చూపిస్తాం

◆ రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి



**ఖమ్మం/హైదరాబాద్, మహానాడు:**
ఇటీవల సెక్స్ స్కాండల్‌లో ఇరుక్కున కర్నాటక ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణను గెలిపించాలని మోదీ ప్రచారం చేశారని, మహిళలను అగౌరవపరచడం బీజేపీకి కొత్త కాదని కాంగ్రెస్ నాయకురాలు, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి విమర్శించారు. ఆమె సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజ్వల్ దేశం విడిచి పారిపోయిన విషయం, ఆయన తండ్రి మీద కేసు నమోద్కై జైలుకు పోయిన తర్వాత కూడా అవి ఇప్పటి వీడియోలు కావని దబాయిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటి వీడియోలు కాకపోతే తప్పుకాదా? సంఘ విద్రోహులు ఎన్నికల్లో పోటీ చేస్తుంటే ఎందుకు ఎన్నికల కమిషన్ మౌనం పాటిస్తుందని ప్రశ్నించారు. బీజేపీ వాళ్లు ఇప్పుడు బేటీ పడావో అంటున్నారు. పార్లమెంట్‌లో నన్ను, సోనియా గాంధీని మహిళలు అని చూడ కుండా అగౌరవ పరిచారు. రోజురోజుకు ప్రజ్వల్ రేవణ్ణ...రావణ లాగే ప్రవర్తించాడని అంటున్నారు. ఆరేళ్లుగా వాళ్ల ఇంట్లో పనిచేస్తున్న మహిళను రేప్ చేశారు అని బాధితురాలు బయటకు వచ్చి చెప్పింది. వాస్తవాలు బయటకు వస్తున్నాయి. హసన్ హెడ్ క్వార్టర్స్‌లో ఒక మహిళను రేప్ చేస్తూ వీడియోలు తీసి అనేక మార్లు బ్లాక్ మెయిల్ చేశాడు. బ్రిజ్ భూషణ్ కొడుకుకు టికెట్ ఇచ్చారు. ఒక మంత్రి కొడుకు రైతుల మీదకు బండి ఎక్కించినా పక్కన పెట్టలేదని ధ్వజమెత్తారు.

**కేసులు వెనక్కు తీసుకోకుంటే తడాఖా చూపిస్తాం**

ఢిల్లీ పోలీసులు తెలంగాణకు వచ్చి పెట్టిన కేసులు విత్ డ్రా చేసుకోవాలి. ఏ హక్కుతో వారు తెలంగాణ వచ్చారు. కేసులు వెనక్కు తీసుకోకుంటే తెలంగాణ తడాఖా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. చట్టానికి విరుద్ధంగా పోలీసులు ప్రవర్తిస్తున్నారు. న్యాయం కోసం పోరాటం చేస్తాం. దొంగ సర్టిఫికెట్లతో పార్ల మెంట్‌కు వచ్చినట్లు కాదు. చరిత్ర తెలిసిన వాళ్లు ఇలా ప్రవర్తిం చారు. మొదటి, రెండు ఫేజ్ ఎన్నికల్లో బీజేపీకి ఓడిపోతున్నామని అర్థమైంది. అందుకే మత సామరస్యాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారని మండిపడ్డారు.

**గల్ఫ్ కార్మికుల ద్రోహి అరవింద్**

బీజేపీ నేత ధర్మపురి అరవింద్‌పై ఎంపీ రేణుకాచౌదరి చార్జిషీట్ విడుదల చేశారు. గల్ఫ్ కార్మికుల ద్రోహి పేరిట ఆయన చేసిన నిర్వాకాలను అందులో వివరించారు.

# బీఆర్ఎస్, మజ్లిస్ అభ్యర్థులపై మాధవిలత ఫిర్యాదు

**హైదరాబాద్, మహానాడు:**
హైదరాబాద్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్, మజ్లిస్ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీపై సోమవారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి బీజేపీ అభ్యర్థి మాధవీలత ఫిర్యాదు చేశారు. గడ్డం శ్రీనివాస్ తప్పుడు అఫిడవిట్ దాఖలు చేశారని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మోదీపై మజ్లిస్ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. కేవలం ఓట్ల కోసం నోటికి వచ్చినట్లు అబద్ధాలు దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఇస్లామిక్ దేశాల్లో నరకడమే మన లక్ష్యం అన్నట్లుగా కొందరు ఇస్లామిక్ వాదులు అంటున్నారని, తప్పుడు ప్రచారం చేస్తున్న ముస్లిం వాదులకు మద్దతు ఇచ్చే విధంగా ఓవైసీ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ఫిర్యాదులో వెల్లడించారు. పసి పిల్లలను సైతం వదిలిపెట్టకుండా ఓట్ల రాజకీయానికి



తెరలేపారని వివరించారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# నీకు, నాకు పోలికేంటి బిడ్డ

ఆనాడు సమైక్యవాదుల సంకలో చేరావు

మేడ్చల్‌తో నేకేంటి సంబంధం?


రేవంత్‌పై ఈటెల రాజేందర్ ఫైర్



**మేడ్చల్, మహానాడు:**
మల్కాజ్‌గిరికి ఐదేళ్లు ఎంపీగా ఉన్నావు. మేడ్చల్‌కు ఒక్క రోడ్డు వేశావా? ఒక మోరి అన్న కట్టించావా? అసలు ఇక్కడ ప్రజలకు కనపడ్డావా? పార్లమెంటులో సమస్యలపై ప్రశ్నించావా? నువ్వు ఈటెల రాజేందర్ ఎవరు అంటావా? అంటూ రేవంత్‌పై బీజేపీ నేత ఈటెల రాజేందర్ ఫైర్ అయ్యారు. మేడ్చల్ మున్సిపాలిటీలో సోమవారం రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి పోచంపల్లిలో మీటింగ్ పెట్టి ఈ ఈటెలకు, మేడ్చల్‌కు ఏంటి సంబంధం అంటున్నాడు.. రేవంత్ రెడ్డికి, మేడ్చల్‌కు సంబం ధం ఉందా..అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన బిడ్డను. ఇదే రేవంత్ రెడ్డి ఆనాడు సమైక్యవాదాన్ని వినిపించిండు.. వాళ్ల సంకలో చేరిండు. ఉద్యమకారుల మీద తుపాకీ తీశాడు. అందుకే నీకు నాకు ఏంటి పోలిక బిడ్డ. రేవంత్ రెడ్డి,నీకు నిజంగా దమ్ముంటే, ప్రజల పట్ల ప్రేమ ఉంటే ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చు. నాలాంటోడు రేపు ఎంపీ అయితే మేడ్చల్‌కు మెట్రో రైల్ వస్తది. అల్వాల్ కు ఫ్లైఓవర్ ఇచ్చేది కూడా మోదీనేనని పేర్కొన్నారు.

# ఉత్తర, దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమకు భారీ వర్ష సూచనలు

**విశాఖపట్నం:**
కోస్తాంధ్ర, రాయలసీమలను చుట్టుముట్టిన వేడి తరంగాల ప్రస్తుత దశకు ముగింపు పలికి మే 7 నుంచి మే 9 వరకు ఉత్తర, దక్షిణ కోస్తా, రాయలసీమలలో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా. ఉత్తర, దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని అమ రావతి ఐఎండీ నివేదిక పేర్కొంది. ఉరుములు, మెరుపులతో గంటకు 40-50 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది.



# అమరావతి

కృష్ణా, గుంటూరు





జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 07, మే 2024




## పోస్టల్ బ్యాలెట్ బదులు ఈవీఎంతో ఓటింగ్

- చిలకలూరిపేటలో ఎన్నికల అధికారి తప్పిదం
- ఓట్లు చెల్లుబాటు అయ్యేలా చూడాల్సిన బాధ్యత ఈసీదే
- మే 14న చెన్నై తెలుగు విద్యార్థుల పరీక్షను రీ షెడ్యూల్ చేయాలి
- ఎన్నికల ప్రధానాధికారికి టీడీపీ నేత వర్ల రామయ్య వినతి

**మంగళగిరి, మహానాడు:**

చిలకలూరిపేటలో పోస్టల్ బ్యాలెట్‌కు పేపర్లు ఇవ్వాల్సింది పోయి ఎన్నికల అధికారి అయిన తహసీల్దారు ఏకంగా ఈవీఎంను ఉపయోగించారని, వారు చేసిన తప్పుకు ఓట్లు చెల్లుబాటు అయ్యేలా చర్యలు తీసుకోవా లని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్‌కుమార్ మీనాకు సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య వినతిపత్రం ఇచ్చారు. ఈ సంఘటనను కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకువెళ్లామన్నారు. అలాగే రాష్ట్రంలో మే 13న ఎన్నికల దృష్ట్యా తమిళనాడులో చదువుకుంటున్న 30 వేల మంది ఓటు హక్కుకు వస్తారని, అక్కడ మే 12, 14న అక్కడ పరీక్ష ఉండటంతో పరీక్ష రాసి ఇక్కడకు వచ్చి మళ్లీ ఒక్కరోజులో తిరిగి వెళ్లడం సాధ్యం కానందున అక్కడి



విద్యాసంస్థలు, అమరావతిలోని విట్ యూనివర్సిటీలు పరీక్షల షెడ్యూల్‌ను రీ షెడ్యూల్ చేసేలా ఆదేశాలివ్వాలని కోరారు. ఎన్నికలు ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించడానికి నూతన డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా సహకరించాలని కోరారు. ఎన్నికల కమిషన్‌ను కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్సీ ఎ.ఎస్.రామకృష్ణ, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీని వాసరెడ్డి, తెదేపా బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్, తెదేపా ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడూరి అఖిల్, గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు వంశీకృష్ణ తదితరులు ఉన్నారు.

## బందరులో డ్రామా ఆర్టిస్ట్ పేర్ని నాని

- ఆస్కార్ లెవెల్‌లో కుమారుడు కిట్టు
- అవకాశం ఇవ్వండి... రూపురేఖలు మారుస్తా
- మచిలీపట్నం టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం, మహానాడు:**

మచిలీపట్నం 26, 27, 38 డివిజన్‌లలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొల్లు రవీంద్ర సోమవారం జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముస్లింల మనుగడ, రాష్ట్రం అభివృద్ధికి కూటమిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ముస్లింల ద్రోహి వైసీపీ అని విమర్శించారు. ఐదేళ్లలో వారిపై జరిగిన దాడులే అందుకు నిదర్శనమన్నారు. జగన్ రెడ్డి కోడి కత్తి డ్రామా ఆడితే బందర్లో పేర్ని నాని తాపీ డ్రామా ఆడారు. జగన్‌కు మించిన డ్రామా ఆర్టిస్టు పేర్ని నాని అని ఎద్దేవా చేశారు. వారిద్దరిని మించిపోయి ఆస్కార్ లెవెల్‌లో పేర్ని కిట్టు నటిస్తున్నాడన్నారు. మచిలీపట్నంలో పేర్ని నాని సుమారు 500 కోట్ల రూపాయలు విలువ చేసే భూమిని కబ్జా చేసి పార్టీ ఆఫీస్ కట్టుకుంటున్నాడు. వైసీపీ అక్రమాలపై పోరాడుతున్నందుకు నాపై 24 అక్రమ కేసులు పెట్టించారు. కేసులకు



భయపడలేదు.. సమస్యలపై పోరాటం మొదలుపెట్టా. పదవుల మీద కాంక్ష లేదు.. కేవలం బందరు అభివృద్ధే నా ఆకాంక్ష. మచిలీపట్నంలో కూటమి జన సునామీ మొదల్కొంది. ఒక అవకాశం ఇవ్వండి నాది మచిలీపట్నం అని గర్వంగా చెప్పుకునే విధంగా బందరు రూపురేఖలను మారుస్తామని పిలుపునిచ్చారు.

## అన్ని వర్గాల మద్దతు

**సికింద్రాబాద్ బీ.ఆర్.ఎస్. ఎంపీ అభ్యర్థి పద్మారావు**

**హైదరాబాద్, మహానాడు:**

ఎన్నికల ప్రచారంలో తమకు అన్ని వర్గాల మద్దతు లభిస్తోందని సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. బీ.ఆర్.ఎస్. విజయం ఖాయంగా మారిందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం పద్మారావు గౌడ్ నాంపల్లి నియోజకవర్గంలోని ఆసిఫ్ నగర్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాంపల్లి నియోజకవర్గం ప్రస్తుత ఎంపీ ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్. వెన్నంటే నిలవనుందని, ప్రజలు కాంగ్రెస్, భాజపా లకు గుణపాఠం నేర్పేందుకు సిద్ధపడుతున్నారని పద్మారావు గౌడ్



పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎం.ఎల్.సి. ఎం.ఎస్. ప్రభాకర్ రావు, బీ.ఆర్.ఎస్. నేతలు ఆనంద్ గౌడ్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహావీర్ నగర్, యాదవ బస్తీ, మందుల గూడా తదితర ప్రాంతాల్లో పర్యటించారు.

## కాకాణి రాక్షస పాలనపై సర్వేపల్లి ప్రజల్లో తిరుగుబాటు

- కల్తీ మద్యంతో ఏడుగురి ప్రాణాలు పోయినా మార్పు లేదు
- ఇప్పుడు మళ్లీ మద్యం కేసుల్లో 15 మంది జైలుకు పోయారు
- ఇంటి బిడ్డలా ఆదరిస్తున్న ప్రతిఒక్కరికీ రుణపడి ఉంటా
- టీడీపీ రాగానే రీ సర్వేతో పాటు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు
- సర్వేపల్లి టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**సర్వేపల్లి, మహానాడు:**

తోటపల్లిగూడూరు మండలం చిన్నచెరుకూరులో ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కేంద్ర మాజీ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పనబాక లక్ష్మితో సర్వేపల్లి టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పర్యటించారు. వారి ప్రచారానికి చిన్నచెరుకూరు వాసులు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి ఎమ్మెల్యేగా నన్ను గెలిపించేందుకు ఎన్నడూ లేని విధంగా ప్రజలే ప్రచారం చేస్తున్నారు. ఇంటి బిడ్డలా ఆదరిస్తున్న సర్వేపల్లి ప్రజలకు రుణపడి ఉంటా. నెలరోజుల నుంచి నిరాటంకంగా టీడీపీలోకి చేరికలు జరుగుతున్నాయి. ఇప్పటికే వైసీపీ నుంచి 5 వేల కుటుంబాలు చేరాయి. సర్వేపల్లి నియోజ కవర్గంలో జరిగిన అవినీతి, అక్రమాలు, దోపిడీ, కక్ష సాధింపులు, అక్రమ కేసులే అందుకు కారణం.

### ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు

ప్రజల పాలిట శాపంగా మారిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే రద్దు చేస్తాం. రీ సర్వే పేరుతో అన్న ఆస్తిని తమ్ముడి పేరుతో, తమ్ముడి ఆస్తిని అన్న పేరుతో మార్చేశారు. 2 ఎకరాల పొలముంటే రికార్డుల్లో 1.60 ఎకరాలే చూపుతున్నారు. ఇదేందయ్యా అంటే తమకు సంబంధం లేదని సమాధానమిస్తున్నారు. వైఎస్సార్ జగనన్న భూరక్ష పేరుతో మన పొలాల్లో వారి పేర్లున్న రాళ్లను హద్దులుగా నాటుతున్నారు. మనకు తాతలిచ్చిన భూములు, కష్టపడి కొనుగోలు చేసిన పొలాల పాసు పుస్తకాల్లో జగన్మోహన్ రెడ్డి ఫొటోలు వేసుకుంటున్నారు. ప్లాట్లు, భూములు కొనుగోలు చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకుంటే స్టాంప్ పేపర్లు వాళ్ల దగ్గర పెట్టుకుని మనకు జెరాక్స్ కాగితాలు ఇస్తారంట. ఇలాంటి పరిస్థితిని గతంలో ఎప్పుడూ చూడలేదు. ఐదేళ్లుగా రాష్ట్రంలో నియంత పాలన సాగుతోంది.

### నియోజకవర్గంలో మాఫియా రాజ్యం

ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోనే కొందరు తహసీల్దార్ల సహకారంతో అనేక అక్రమాలకు పాల్పడ్డారు. ఇద్దరు తహసీల్దార్లు సస్పెన్షన్‌కు గురయ్యారు. భూకుంభకోణాల్లో ఐదుగురు జైళ్లకు



పోయారు. 2014లో కల్తీ మద్యంతో ఏడుగురు ప్రాణాలు కోల్పోయేం దుకు కారణమైన కాకాణిలో మార్పు కరువైంది. అప్పట్లోనూ ఆయన జైలుకు పోకుండా అనుచరులను, సహచరులను పంపాడు. ఈయన కేసుల్లోనే ఇంటర్నేషనల్ స్మగ్లర్ అప్పా జైలులోనే చనిపోయాడు. ఇప్పుడు మళ్లీ అక్రమంగా మద్యం నిల్వ చేసి 15 మందిని జైలుకు పంపాడు. ఇలాంటి ప్రమాదకరమైన వ్యక్తి ప్రజాజీవితం లోకి రావడం దురదృష్టకరం. ప్రజల్లో తిరుగుబాటు మొదల్కొంది. రాక్షసపాలనపై సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు సరైన తీర్పు ఇవ్వబోతున్నారు. తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి రాగానే రీ సర్వేను రద్దు చేయడంతో పాటు పొలాల్లో నాటిన రాళ్లను పీకిపారేస్తాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడంతో పాటు జగన్మోహన్ రెడ్డి ఫొటోలున్న పాసుపుస్తకాల స్థానంలో కొత్త పుస్తకాలిస్తామని స్పష్టం చేశారు.

## బ్యాలెట్ ఓటింగ్ దగ్గర వైసీపీ మూకలు

- నిబంధనలకు విరుద్ధంగా బూత్‌లలోకి ప్రవేశం
- వారి అరాచకాలను తీవ్రంగా ఖండిస్తున్నాం
- ఎన్నికల అధికారులు, పోలీసులకు ఫిర్యాదు చేశాం
- టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శ్రీకృష్ణదేవరాయలు, చదలవాడ

**నరసరావుపేట, మహానాడు:**

వైసీపీ వెన్నులో వణుకు మొదల్కొందని, ఓటమి భయంతోనే ఓటర్లను ఇబ్బంది పెట్టే విధంగా అరాచక చర్యలకు పాల్పడు తున్నారని నరసరావుపేట ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు లావు శ్రీకృష్ణదేవరాయలు, చదలవాడ అరవింద్‌బాబు మండిపడ్డారు. నరసరావుపేట మండలం పెట్రూవారి పాలెంలో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ఉద్యోగస్తులంతా తెదేపా వైపే ఉండడంతో వైసీపీ నేతల్లో భయం మొదల్కొందన్నారు. ప్రశాం తంగా జరుగుతున్న బ్యాలెట్ ఓటింగ్ వద్ద అలజడి సృష్టించేందుకు యత్నిస్తున్నారని, ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సోమవారం నరసరావుపేట పట్టణం ఎస్ఎస్ఎన్ కాలేజీలో జరుగుతున్న పోస్ట ల్ బ్యాలెట్ ఓటింగ్ వద్ద నిబంధనలకు విరుద్ధంగా వైసీపీ మూకలు బూత్‌ల వద్దకు ప్రవేశించడం, లోపలే ప్రెస్ మీట్‌లు పెట్టడం, తెదేపాపై తప్పుడు ఆరోపణలు చేయడం, ఇవన్నీ వారి పిరికి చర్యలకు నిలువుట ద్దమని విమర్శలు చేశారు. దాదాపు 30 మందికి పైగా వైసీపీకి చెందిన వ్యక్తులు ఎన్నికల కాంపౌండ్ లోపలికి ప్రవేశించడం దారుణమన్నారు. దీనికి తోడు ఎమ్మెల్యే గోపిరెడ్డి తప్పుడు వ్యాఖ్యలు చేయడం, వారి అనుచరులు పోలింగ్ బూత్ పరిసర ప్రాంతంలో సమస్యాత్మకంగా తిరగటం, తెలుగుదేశం పార్టీ నేతలపై దాడి చేయడం వంటి



వాటిని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని.. మొదట ఉద్యోగస్తులే వారికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

ఈ విషయంపై ఎన్నికల అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. పోలీసులు ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని కోరారు.

ఎటువంటి ఘటనలు జరిగినా నష్టపోయేది అంతిమంగా ప్రజలేనని గుర్తుంచుకోవాలని హితవుపలికారు.

## జగన్‌తో.. మో'ఢీ'

(మొదటిపేజీ తరువాయి..)

కూటమిలో సమరోత్సాహం నింపింది.

ఇప్పటిదాకా బీజేపీ-వైసీపీ తెరచాటు బంధం కొనసాగుతోందన్న అనుమానాలను పటాపంచలు చేస్తూ..ఏపీ సీఎం-వైసీపీ అధినేత జగన్ సర్కారుపై, ప్రధాని నరేంద్రమోదీ చేసిన మాటల దాడి, కూటమిలో కొత్త జోష్ నింపింది. చిలక లూరిపేట బొప్పూడి సభలో.. జగన్ సర్కారును పల్లెత్తు మాట అనని మోదీ వైఖరిపై, కూటమిలో అసంతృప్తి వెల్లువెత్తింది. ఆ తర్వాత డీజీపీ- సీఎస్-టీటీడీ ఈఓ బదిలీలపై ఈసీ మౌనంపైనా అనుమానం తొంగిచూసింది. జగన్ ఒత్తిడి కారణంగానే ఎంపి రఘురామకృష్ణంరాజుకు నర్సాపురం టికెట్ ఇవ్వలే దన్న చర్చ జరిగింది.

ఈ క్రమంలో బొప్పూడి సభలో మోదీ ఏపీ సీఎం జగన్‌పై, విమర్శలకు దూరంగా ఉండటం సహజంగానే అనుమానాలు పెంచినట్లయింది. తర్వాత ఇంటలిజన్స్ చీఫ్, ఐజీ రఘురామిరెడ్డి, ఎస్పీలు, కలెక్టర్ల బదిలీల ప్రక్రియ ప్రారంభమయి.. మోదీ వచ్చే ముందు రోజు.. అంటే అమిత్‌షా రాష్ట్రానికి వచ్చిన రోజు, డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిపై వేటు పడేవరకూ వెళ్లింది. దీనితో బీజేపీ-వైసీపీ బంధంపై ఉన్న అనుమానాలు చాలావరకూ తొలగిపోయాయి. కానీ సీఎస్ జవహర్‌రెడ్డిని మాత్రం కొనసాగించడంపై, అసంతృప్తి ఇంకా కొనసాగుతూనే ఉంది. అది వేరే కథ.

తాజాగా రాష్ట్ర పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ.. తాము జగన్‌తో లేమని, టీడీపీ-జనసేనతోనే ఉన్నామన్న సంకేతాలిచ్చేందుకు, అనకాపల్లి-రాజమండ్రి వేదికలను వినియోగించుకున్నట్లు స్పష్టంగా కనిపించింది. రెండు సభల్లోనూ ఆయన, జగన్ సర్కారును దునుమాడారు. జగన్ జమానాలో ల్యాండ్, శాండ్, మైన్ మాఫియా నడుస్తోందంటూ విరుచుకుపడ్డారు. ఐదేళ్లలో అభివృద్ధి అడుగంటిపోయిందని, కేంద్రం ఇచ్చిన నిధులను కూడా మళ్లించారని మండిపడ్డారు.

బొప్పూడి సభలో చంద్రబాబును సీఎంను చేయండి అని స్పష్టంగా చెప్పని మోదీ.. తాజాగా పాల్గొన్న రెండు సభల్లోనూ.. "చంద్రబాబునాయుడే ముఖ్యమంత్రి" అని విస్పష్టంగా ప్రకటించడం ద్వారా, టీడీపీ శ్రేణుల మన సు గెలుచుకున్నారు. "చంద్రబాబునాయుడు నిజాయితీపరుడు. అందుకే మేం ఆయ నతో కలసి నడుస్తున్నాం. ఆయనది అభివృద్ధివాదమైతే.. వైసీపీ ప్రభుత్వానిది అవినీతివాదం"అని ప్రకటించడం ద్వారా, బీజేపీ నాయకత్వం.. జగన్‌తో లేదన్న సంకేతాలిచ్చినట్లు స్పష్టమయింది.



"జగన్ సర్కారు అవినీతిలో జెడ్ స్పీడ్‌తో ముందుకువెళుతోంది. వైసీపీకి అవినీతి నిర్వహణ తప్ప ఆర్థిక నిర్వహణ తెలియదు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం నెంబర్ వన్‌లో ఉంటే, జగన్ పాలనలో అప్పుల్లో కూరుకుపోయింది. రాష్ట్రానికి బాబు నాయకత్వం అవసరం. జగన్ పాలనలో అభివృద్ధి సున్నా. అవినీతిలో మాత్రం వందశాతం. మద్యం సిండికేట్లుగా మారారు. మేం మళ్లీ అమరావతిని రాజధానిగా చేసేందుకే టీడీపీతో జతకట్టాం" అని స్పష్టం చేయడం ద్వారా, కృష్ణా-గుంటూరు జిల్లాల్లోని రైతుల మనసు గెలుచుకున్నారు. అయితే కాంగ్రెస్-వైసీపీ రెండూ ఒకటేనంటూ, ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు మాత్రం చర్చనీయాంశమయ్యాయి. ఏపీలో కనీస బలం లేని కాంగ్రెస్‌పార్టీ గురించి మాట్లాడాల్సిన అవసరం లేదన్నది కూటమి నేతల అభిప్రాయం.

అయితే.. ఏపీ సీఎం జగన్‌పై మోదీ కఠిన వైఖరి ప్రదర్శించడానికి, బలమైన కారణాలు లేకపోలేదు. రఘురామకృష్ణంరాజుకు జగన్ ఒత్తిళ్లతోనే ఎంపీ సీటు ఇవ్వలేదని.. డీజీపీ-సీఎస్ బదిలీలపై నత్తనడక.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి లేఖ రాసినా పట్టించుకోకుండా, టీటీడీ ఈఓ ధర్మారెడ్డి పదవీ కాలాన్ని పొడిగించిన అంశాలపై, కూటమిలోని టీడీపీ-జనసేన శ్రేణులు అసంతృప్తిగా ఉన్నాయన్న విషయాన్ని, రాష్ట్ర బీజేపీ నేతలు బీజేపీ జాతీయ సంఘటనా మహామంత్రి బీఎల్ సంతోష్‌జీకి స్పష్టం చేసినట్లు సమాచారం.

అంతకుముందు బొప్పూడిలో ప్రధాని మోదీ కూడా, జగన్ సర్కారుపై విమర్శలు చేయకపోవడంపై నాటుకున్న అసంతృప్తిని రాష్ట్ర బీజేపీ నేతలు సంతోష్‌జీకి నివేదించారు. ఈ పరిణామాలన్నీ, బీజేపీ అసెంబ్లీ-లోక్‌సభ అభ్యర్థుల విజయంపై ప్రభావితం చేస్తాయని.. అవి టీడీపీ-జనసేన ఓట్లు, బీజేపీ అభ్యర్థులకు బదిలీ కాకపోవడానికి కారణమవుతాయని రాష్ట్ర బీజేపీ నేతలు సంతోష్‌జీకి వివరించారు. దాని ఫలితమే మోదీ తాజా వ్యాఖ్యలని పార్టీ వర్గాలు వెల్లడించాయి.



'ప్రధాని మోదీ సహా రాష్ట్రానికి వచ్చే కేంద్రమంత్రులంతా, జగన్ ప్రభుత్వాన్ని విమర్శించడం లేదని మీ మీడియాలో విమర్శిస్తున్నారు. దానికి తోడు డీజీపీ-సీఎస్ బదిలీలు కూడా లే టయ్యాయి. టీటీడీ ఈఓ ధర్మారెడ్డికి వద్దన్నా డెప్యుటేషన్ పొడిగించారు. దీనిపై మీ మీడియా రాసిన కథనాలన్నీ, మేం ఎప్పటికప్పుడు పైకి పంపించాం. అంతకుమించి మేమేం చేయలేం. మా పనిచేశాం. ఇప్పుడు వాళ్ల పని వాళ్లు చేసినట్లు అర్థమయింది. మా పార్టీ మీరనుకుంటున్నట్లు, మీరు కోరుకుంటున్నట్లు వెంటనే నిర్ణయాలు తీసుకోదు. ఎప్పుడు అవసరమో అప్పుడే తీసుకుంటుంది' అని బీజేపీ కీలక నేత ఒకరు వ్యాఖ్యానించారు.

మొత్తంగా ప్రధాని మోదీ రాష్ట్ర పర్యటన సందర్భంగా ఆయన ప్రసంగం, బీజేపీ-వైసీపీ ఒకటి కాదని.. మోదీ ఏపీ సీఎం జగన్‌తో లేరన్న విషయాన్ని స్పష్టం చేసినట్టయింది. ఇది ఇప్పటివరకూ.. ఇష్టం లేని కాపురం చేస్తున్న, టీడీపీ-జనసేన శ్రేణుల అనుమానాలను పటాపంచలు చేసేందుకు ఉపయోగపడింది. ప్రధానంగా మోదీ సభలు.. రాజమండ్రి-అనకాపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థులతోపాటు, టీడీపీ-జనసేన అసెంబ్లీ అభ్యర్థుల విజయానికి, టానిక్‌లా పనిచేశాయన్న భావన కూటమిలో స్పష్టంగా కనిపించింది.

9

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 07, మే 2024



# ప్రజలు చస్తున్నా..
# చూస్తూ నవ్వుకునే వ్యక్తి జగన్

- నార్సిస్టిక్ అనే మానసిక వైకల్యంతో ఉన్న సైకో జగన్
- ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌తో ఐఏఎస్‌లకే చిక్కులు...
- ఇక సామన్యులకు చుక్కలే
- జగన్ దోచిన డబ్బులు ప్రజలకు చేరాలి
- సీమలో 198 ప్రాజెక్టులను జగన్ రద్దు చేశాడు
- పాణ్యం ప్రజాగళం సభలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి మాట్లాడినందుకు తనపై కేసు పెట్టారని, ఏం చేసుకుంటారో చేసుకోండని చంద్రబాబు సవాల్
- జగన్ బొమ్మ ఉన్న పట్టాదారు పాసుపుస్తకం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గెజిట్ ప్రతులను తగలబెట్టిన చంద్రబాబు

**పాణ్యం,మహానాడు:** రాయలసీమలో పుట్టాను. రాయలసీమ బిడ్డను నేను. ఎండను సైతం లెక్కచేయకుండా ప్రజలు సభకు వచ్చారు. సూర్యుడు మిమ్మల్ని చూసి భయపడుతున్నారు. రాయలసీమ మనదే. గత ఎన్నికల్లో రాయలసీమలో 52 సీట్లకు గాను 49 సీట్లు సైకో గెలిచాడు. ఇప్పుడు 52కి 52 సీట్లు మనమే గెలవబోతున్నాం. రాయలసీమలో 3 సీట్లు మాత్రమే గెలిచారని ఎగతాళి చేశారు. కాని ఇప్పుడు జగన్‌కి పులివెందలలో కూడా ఎదురగాలి వీస్తుందని ఫ్రస్టేషన్‌కి వచ్చేశాడు.

జగన్‌కు కోసం వస్తే ఒకప్పుడు టివి పగులగొట్టేవాడంటా ఇప్పుడు ఈ ఫ్రస్టేషన్‌లో ఎంత మందిని బలితీసుకుంటారో తెలియదు. సైకో జగన్‌ని నమ్మినందుకు ప్రజలు మోసపోయారు, నష్టపోయారు. ప్రజల్లో బాధ, కసి, ఆవేదన, ఆగ్రహాన్ని మే 13న పోలింగ్ బూత్‌లో టిడిపికి ఓటు వేసి వైసీపీని భూస్థాపితం చేయాలి.

## తల్లి, చెల్లికి గౌరవం ఇవ్వని జగన్ మహిళలకు గౌరవం ఇస్తాడా?

అవినీతి ప్రభుత్వాన్ని ఇంటికి పంపించడానికి, గూండా గిరిని అణచివేయడానికి, మళ్లీ పోలవరం కట్టి రాయలసీమకు నీళ్లు ఇవ్వడానికి, అమరావతిని కట్టి ప్రజానీకానికి ఉద్యోగాలు ఇవ్వడానికి కూటమి కలిసిందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అన్నారు. టిడిపి ప్రభుత్వంలో అన్ని ప్రాజెక్టుల పనులు పరిగేత్తించాం. కాని జగన్ 5 ఏళ్లు అన్ని ప్రాజెక్టుల పనులను అటకెక్కించాడు. జగన్ ఒక అహంకారి, ఒక సైకో, ఒక విధ్వంసకారుడు, ఒక దోపిడీదారుడు. నార్సి విధానం అనే రోగం జగన్ కు ఉంది.

అంటే వాళ్లు చెప్పిందే వినాలి, ఎదురుతిరిగితే వాళ్ల మీద దాడి చేస్తారు, చంపేస్తారని జగన్ అదే విధానం అమలు చేస్తున్నారని ఒక డాక్టర్ చెప్పారు. గతంలో ఇదే మానసిక స్థితితో ఉన్న హిట్లర్, బిన్ లాడెన్, ఆఫ్ఘనిస్థన్ తాలిబన్లు, నార్త్ కొరియాలో కిమ్ లు, ఇప్పుడు కిమ్ తాత జిమ్ జగన్ ది కూడా ఇదే పరిస్థితి. చెప్పిన అబద్ధం చెప్పకుండా చెబుతూ అందరిని మోసం చేస్తాడు. వీళ్లకు తల్లికి మీద ప్రేమ లేదు. మొన్నటి వరకు తల్లి వైసీపీ గౌరవ అధ్యక్షురాలు ఇప్పుడు తల్లి ఎందుకు కనపడటం లేదు?

తల్లిని చూడలేని జగన్ రాష్ట్ర మహిళలను ఏం చూస్తారు? ఆస్థిలో సమాన హక్కు చెల్లిలు ఇవ్వకుండా ముప్పుతిప్పలు పెట్టారు. ఆయన చెల్లిలు దయాదాక్షిణ్యాలపై బ్రతకాలి. కక్షతీర్చుకోవాలి, ఆఖరికి చెల్లిలు కట్టుకున్న చీర గురించి జగన్ మాట్లాడుతున్నారు. ఆయన నాన్నతో పాటు పిల్లలను సైతం ప్రేమించరు. ఆఖరికి వాళ్లను వాళ్లు కూడా ప్రేమించుకోరు. ఇదే నార్సీ విధానం, మానసిక వైకల్యం అవునా కాదా?

## ఐదేళ్ల పాటు పరదాల మాటున దాటిన జగన్

ఒక ఎంపీ జగన్ కు వ్యతిరేకంగా తిరగబడ్డాడని ఆయనపై సీఐడీ కేసులు పెట్టి పోలీస్ కస్టడీలో అతనిని కొడుతూ ఉంటే తాడేపల్లి కొంప నుంచి చూస్తూ బలే కొడుతున్నారు, ఇంకా కొట్టమని అంటున్నాడు ఈ సైకో. నంద్యాలలో ఏ కేసు లేకుండా నడిరాత్రి వచ్చి మిమ్మల్ని అరెస్ట్ చేస్తామన్నారని, ఎందుకు అని ప్రశ్నిస్తే సమాధానం లేదు. చివరకు నాకే దిక్కు లేకపోతే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటి? అదే నార్సి విధానం. బాబాయ్ ని గొడ్డలితో లేపెయ్యడం, గులకరాయి డ్రామా, కోడికత్తి నాటకం, తండ్రి లేని బిడ్డ అని చెప్పుకొని ఆ తరువాత తండ్రిని చంపిన వాళ్లకే ఎంపీ పదవి కట్టబెట్టారు.

జగన్ దేవుడు కంటే గొప్పవాడు అని అనుకుంటారు. పాలించమని అధికారం ఇస్తే ఒక్క రోజు సెక్రటేరియట్ రాలేదు. ఇది నార్సీ విధానం. ఎన్నికల ముందు రాజధాని అమరావతి అని చెప్పి అధికారంలోకి వచ్చాక మూడు రాజధాని అంటూ మాటమార్చాడు. ఇది నార్సి విధానం కాదా? ఎమ్మెల్యే, ఎంపీలకే ఐదేళ్లు ఇంటర్వ్యూ ఇవ్వలేదు. ఐదేళ్లు పరదాలు, బార్కేడ్లు కట్టుకొని తిరగాడు. అంతేకాదు ఆయన దారిలో పచ్చని చెట్లు కూడా ఉండకుండ నరికేశారు. ఆయనకు ప్రజలన్నా, చెట్లన్నా, పుట్లన్నా భయం. ఇప్పుడు మాత్రం ఎన్నికల కోసం వస్తున్నారు. ఐదేళ్లు మీడియా ప్రశ్నిస్తుందని కేసులు పెట్టారు. ఒక్క రోజు ప్రెస్ మీట్ పెట్టని వ్యక్తి సైకో. ప్రతిపక్షాలు మాట్లాడకూడదని జీవో నెం.1 తెచ్చారు. ఈ నార్సీ విధానం వలన ప్రజలు నష్టపోయారు.

## జే బ్రాండ్లతో జనాల ప్రాణాలను హరిస్తున్న జగన్

ముఖ్యమంత్రి అయిన వెంటనే మొదట కలెక్టర్ల సమావేశం పెట్టిన ప్రజా వేదికనే కూల్చి విధ్వంశానికి నాంది పలికారు. రూ. వేలకోట్లతో నిర్మించిన రాజధాని అమరావతిని చదలు పట్టించారు. రాయలసీమలో 198 ప్రాజెక్టులను రద్దు చేశారు. పోలవరాన్ని సర్వనాశనం చేశారు. ప్రాజెక్టులకు మరమ్మత్తులు చేయకపోవడంతో కొట్టుకుపోయాయి. రూ.13 లక్షల కోట్లు అప్పు చేశారు. ఈ ప్రభుత్వంలో ఏ ఒక్కరు బాగుపడలేదు. ప్రజల జీవన ప్రమాణాలు పెరగలేదు, ఆదాయం పెరగలేదు, ఖర్చులు పెరిగాయి. కానీ జగన్ ఆదాయం పెరిగింది.

గతంలో క్వార్టర్ రూ.60 ఇప్పుడు రూ.200 పెంచారు. రూ.140 జగ్గాభాయ్ జేబులోకి వెళుతున్నాయి. ఒకటి దాటితో కిక్క ఎక్కదు, రెండు తాగితే కడుపులో మంట, మూడోది తాడితే గోవిందా? నాశిరకం మద్యంతో ప్రజల ప్రాణాలను తీస్తున్నారు. జగ్గభాయ్ బ్రాండ్ తో శ్మశాలకు పంపిస్తున్నారు. మా ఆడబిడ్డల మంగళసూత్రాలు తెగుతున్నా, ప్రజలు చస్తూ ఉన్నా, చూస్తూ నవ్వుకునే వ్యక్తి జగన్.

## నన్ను చంపేందుకు కుట్ర చేసిన జగన్

నన్ను కూడా చంపే కుట్ర చేశారు. 24 క్లోమోర్ మైన్స్ తో నా మీద బ్లాస్ట్ చేస్తే సాక్షాత్తు వెంకటేశ్వర స్వామి ఏడు కొండలు దిగివచ్చి నన్ను కాపాడారు. గులకరాయి కనపడదు, కాని దెబ్బ మాత్రం తగులుతుంది కాని ఆయనను హత్యా ప్రయత్నం నేను చేయించానని డ్రామాలాడారు. ఒకప్పుడు ట్రాక్టర్ ఇసుక రూ.1000, ఇప్పుడు రూ.5000కి పెరిగింది. రూ.4000 జగ్గాభాయ్ కి పోతుంది. 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు చంపేయాలని చూస్తున్నారు. ఒక్క రోడ్డు వేయలేదు, కాలవలో పూడిక తియ్యలేదు, ఒక్క ప్రాజెక్టు కట్టలేదు. నార్సి విధానం అంటే ఇదే. జగన్ రెడ్డి దోచేసిన డబ్బులపై నేను క్యాష్ వార్ చేస్తున్నాను. ప్రజా మేనిఫెస్టోతో మీ ముందుకు వచ్చాను.

## భూమి మీది బొమ్మ జగన్‌దా?

భూమి మీదా? జగన్మోహన్ రెడ్డిదా? పట్టాదారు పాసు పుస్తకంపై జగనన్న భూహక్కు చట్టం అని జగన్ ఫోటో వేసుకున్నారు. ప్రజలకు వాళ్ల భూములు వాళ్ల ముత్తాతలు ఇస్తే జగన్ ఇచ్చినట్లుగా జగన్ బొమ్మ ముద్రించుకుంటున్నారు. అందుకే ఈ కాపీని చించి తగులబెడతాను. మీ భూములన్ని జగన్ అకౌంట్లో వేసుకుంటారంటా? మీ భూమి అమ్మాలంటే జగన్ పర్మిషన్ కావాలంటా? అందుకే ఈ నల్లచట్టం కాగితాలను కూడా తగులబెట్టాలి. మీ ఆస్తులు కొట్టేసేవాడు మీకు కావాలా?

## ఐఏఎస్‌లను వదలని భూ చట్టం


ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైట్లింగ్ యాక్టు ప్రత్యక్ష బాధితుణ్ని అంటూ ఒక ఐఏఎస్ మాజీ రెవిన్యూ ఛీఫ్ సెక్రటరీగా పని చేసిన అధికారి ట్వీట్ పెట్టారు. కృష్ణా జిల్లా విన్నకోటలో పట్టాభూముల మ్యుటేషన్‌కు ఇబ్బందిపడ్డాను. చనిపోయిన నా తల్లిదండ్రుల పట్టా భూముల మ్యుటేషన్ను నిరాకరించారు. పట్టా భూముల మ్యుటేషన్ల రెవెన్యూ అధికారులు నిరాకరించారు. తహసీల్దార్ నా దరఖాస్తును తిరస్కరించారు. పోస్టు ద్వారా ఆర్డీవో పంపిన పత్రాలను తెరవకుండానే తిరిగిచ్చేశారు. నా తల్లిదండ్రుల భూములపై నాకు హక్కు లేకుండా చేస్తున్నారు. ఐఏఎస్ అధికారిగా 36 ఏళ్లు ఏపీకి సేవలందించిన నాకే ఇలాంటి పరిస్థితి. ఇక సామాన్య రైతుల దుస్థితిని ఊహించ లేమని మెసేజ్ పెట్టారు. అందుకే ప్రజలందరిలో స్ఫూర్తి రావాలి.

## కూటమి ప్రజా మేనిఫెస్టో సూపర్ హిట్

ప్రజా మేనిఫెస్టో మీ జీవితాలను మార్చే సూపర్ సిక్స్ తో పాటు మరోపక్క మోదీ గ్యారెంటీతో అనుసంధానం చేస్తున్నాం. ఆడబిడ్డలకు మంచి రోజులు వస్తున్నాయి. అన్న క్యాంటీన్ రావాలన్నా, రంజాన్ తోఫా కావాలన్నా, ముస్లిం ఆడ బిడ్డలకు దుల్హన్ రావాలన్నా, పండుగ కానుకలు రావాలంటే తెలుగుదేశం రావాలి. డీఎస్సీలో అప్రంటీస్ రద్దు చేస్తాం.ఒక్కో ఆడబిడ్డకు నెలకు రూ.1,500 ఇస్తాం. తల్లికి వందనం కింద చదువుకునే ఒక్కో విద్యార్థికి రూ.15,000 ఇస్తాం. అందరిని చదివించే బాధ్యత మాది.3 వంట గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తాం. ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. కేంద్రం ఆడబిడ్డలు లక్షాదికారులు అయ్యేందుకు పథకాలు తెచ్చారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ వస్తుంది.

## కూటమిది విజన్ జగన్ ది పాయిజన్

బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి బిడ్డ శబరిని ఆశీర్వదించాలి. చరి



తమ్మ కష్టం వస్తే పలుకుతుంది, ఇబ్బంది వస్తే ఊ కొడుతుంది. అడ్డం వస్తే ఎదురుతిరుగుతుంది. పనుల్లో చాలా దిట్ట. వైసీపీ కబ్జా కోరు జాగ్రత్త. మా శబరి, చరితమ్మ దుర్గాదేవిలా మారి భూబకాసురుల అంతం చూస్తారు. జాబు రావాలంటే బాబు రావాలి. మెగా ఎస్సీపైనే తొలి సంతకం చేస్తాను. ఏపీపీఎస్సీలో ఉద్యోగాలు నోటిఫై చేస్తాను. ఉద్యోగం వచ్చే వరకు రూ.3వేల భృతి ఇస్సాను. ఐదేళ్లల్లో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాను. ఓర్వకల్లు విమానాశ్రయం కట్టించాను. ఓర్వకల్లు ఇండస్ట్రీయల్ టౌన్ షిప్ తీసుకువచ్చాను. అందుకే కొన్ని కంపెనీలు వచ్చాయి.

30 వేల ఎకరాల భూమిలో హైదరాబాద్ కు సెట్ లైట్ హబ్ గా తయారు చేసి హైదారబాద్ లో ఉంటే ఉద్యోగులు ఓర్వకల్లుకు రావాలని కలలు కన్నాను. కాని జగన్ హయాంలో పెట్టుబడులు పారిపోయాయి. అమర్ రాజా బ్యాటరీస్ తిరుపతి నుంచి పారిపోయింది. నేను వచ్చిన వెంటనే కియా పరిగెత్తుకుంటూ వచ్చింది. అది నా బ్రాండ్ ఇది జగన్ విధ్వంసం. జాబు కావాలా? గంజాయి కావాలా? గంజాయి వద్దు జాబు ముద్దు. నాది విజన్ జగన్ ది పాయిజన్. ఓర్వకల్లు విమానాశ్రయం దాని పక్కనే ఇండస్ట్రియల్ హబ్, పక్కనే నేషనల్ హైవే, అక్కడే సోలార్ తో కరెంట్ ఉత్పత్తి పెట్టాం.

ఏషియాలోనే అతి పెద్ద పోలార్ ప్లాంట్ ఇక్కడే పెట్టాం. అందుకే కరెంట్ ఎక్కువ వచ్చేది బిల్లులు తక్కువ వచ్చేవి. కాని జగన్ హయాంలో 9 సార్లు కరెంట్ చార్జీలు పెంచారు. నిత్యావసర ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిపోవడంతో ప్రజలు బాధపడుతుంటే కాని నార్సి జగన్‌కు ఆనందపడుతున్నాడు. రూ.200 పింఛన్ రూ.2000 పెంచితే నార్సి జగన్ మాత్రం రూ.1000 నుంచి రూ.3000 వేశానని చెబుతున్నారు. ఒక అబద్దాన్ని చెప్పి చెప్పి నిజం చేయాలనే చూడటమే నార్సి విధానం. నేను ఏప్రిల్ నుంచి రూ.4వేల పింఛన్ ఇస్తానంటే జగన్ మాత్రం 2028 నుంచి రూ.250 పెంచుతానని అంటున్నాడు.

జూన్‌లో అధికారంలోకి వచ్చిన వెంటనే జులై నెల రూ.4వేలతో పాటు ఏప్రిల్, మే, జూన్ ల రూ.3వేలు కలిసి రూ.7వేలు మొదటి తారీఖునే మీ ఇంటి వద్దనే ఇస్తాను. వాలంటీర్ల లేదనే నెపంతో సచివాలయానికి రమ్మని 33 మంది వృద్ధులను పొట్టనపెట్టుకున్నారు. నేడు బ్యాంకుల చుట్టూ తిప్పుతున్నారు. శవరాజకీయాలు చేయడమే జగన్ నార్సి విధానం. వాలంటీర్లులందరికి రూ.10వేలు పెంచుతాం. పోస్టలో బ్యాలెట్ లో ఓట్లు వేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. 80 శాతం మంది ఉద్యోగస్థులు కూటమికే ఓట్లు వేశారు. ఎండ ఉందని వెనకడుగు వేయవద్దు ఓటు వేయడానికి కదలిరా ముందు.

## పార్లమెంట్‌లో సీఏఏ, ఎన్ఆర్సీ బిల్లులకు వైసీపీ మద్దుతు

పాణ్యం నియోజకవర్గంలో 1.60 లక్షల ఓట్లు 16 డివిజన్లలలో ఉన్నాయి అదే విధంగా 1.50 లక్షల ఓట్లు గ్రామీణ ప్రాంతంలో ఉన్నాయి. ఓటు వేయకపోతే ఏమౌతుందని అనుకుంటూ జగన్ లాంటి వాళ్లు నార్సి విధానం తెస్తున్నారు. ప్రతి ఒక్కరు ఓటు వేయాలి. ఓటు వేయకపోతే చనిపోయినట్లే లెక్క. ఓటు వేయకపోతే చాలా అన్యాయం జరుగుతుంది. బీసీ డిక్లరేషన్ తెస్తాం. రూ. 1.50 లక్షల కోట్లు ఖర్చు పెడతాం. సామాజిక న్యాయం చేశాను. కర్నూలు ఎంపీ కురబ కులస్థుడు, అనంతపురం ఎంపీ బోయకు, హిందుపురం ఎంపీ కూడా కురబ కులస్థుడికి ఇచ్చాను.

నంద్యాల ముస్లిం, కర్నూలు వైశ్య, కొడుమూరు మాదిగ, ప్రత్తికొండ ఈడిగ, మంత్రాలం, ఆదోని బోయలు, ఆరూరు, లింగాయత్తులకు ఇచ్చాం. కాని వైసీపీ ఒక్క రెడ్డి సామాజిక వర్గానికి మాత్రమే ఇచ్చారు. 4 శాతం రిజర్వేషన్ కాపాడతాను. కర్నూలు లో ఉర్దూ యూనివర్సిటీ పెట్టాం. ఉర్దూ భాషను రెండో భాషగా పెట్టాను. పార్లమెంట్ లో సీఏఏ, ఎన్ఆర్సీ బిల్లులకు వైసీపీ మద్దుతునిచ్చారు. జగన్ ఐదేళ్లల్లో ఢిల్లీలో చీకటి ఒప్పందం గల్లీలో పోరాటం చేశారు.

## కేజీఎఫ్‌ను మించింది కాటసాని గ్రావెల్ ఫీల్డ్

అవినాష్ రెడ్డి గొడ్డలి వీరుడు. ఇక్కడ ఆసుపత్రికి వచ్చి ఎన్ని నాటకాలాడారో చూశారుగా? కాటసాని కబ్జాల రెడ్డి కావాలా? కేజీఎఫ్ సినిమా మాదిరి ఇక్కడ కూడా కాటసాని గ్రావెల్ ఫీల్డ్ ఉంది. జగన్నాథ గుట్ట కొల్లగొట్టాడు. జర్నలిస్టుల భూములు కబ్జా చేశాడు. నాటు సారా, సెటిల్ మెంట్లు చేశాడు. దాడులు చేయించాడు. పాణికేశ్వర స్వామి భూములు కబ్జా చేశాడు. నకిలీ పత్రాలు సృష్టించారు. గజ్జల కొండలో కోట్ల విలువ చేసే గ్రావెల్ తవ్వేశాడు.

ముజాఫర్ నగర్ లో 524 సర్వే నెంబర్ లో మసీదుకు చెందిన 2 ఎకరాలు కబ్జా చేశాడు. భూమి కోసం పోరాడిన ముస్లింని బెదిరించారు. ప్రశ్నించినందుకు ఈనాడు కార్యాలయంలపై దాడులు చేశాడు. ఇద్దరు దుర్గామాతలు కబ్జాల రెడ్డిని రాజకీయ భూస్థాపతం చేస్తారు.

## పాణ్యం నియోజకవర్గానికి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

ఈ ప్రాంతంలో రెండు రోజులకు ఒక సారి నీళ్లు వస్తున్నాయి. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి రోజు నీళ్లు ఇస్తాం. హంద్రీనీవా నుంచి లిఫ్ట్ ఏర్పాటు చేసి ఓర్వకల్లులో కల్లూరు మండలానికి నీళ్లిస్తాం. అలగనూరు రిజర్వేషన్ ను ప్రత్యేక కెనాల్ ద్వారా గడివేముల మండలానికి, పెసలవాయి కెనాల్‌కి నీటిని అనుసంధానం చేస్తాం.

దీని ద్వారా గడివేముల, గండిఆత్మకూరు, నంద్యాల మండలంలో 30 వేల ఎకరాలకు నీళ్లు వస్తాయి. ఓర్వకల్లులో పరిశ్రమలు వస్తాయి. వైసీపీని ఓడించడానికి ప్రజలందరూ సిద్ధమా? పట్టుదల, సంకల్పంతో వైసీపీని చిత్తు చిత్తు ఓడించడానికి ముందుకు వెళ్లాలి.




Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144